హైదరాబాదు ఎడిషన్ 305038 HYDERABAD EDITION

ఆంధ్రపత్రిక దినపత్రిక
చందా రేట్లు
దినపత్రిక – 0-25 పైసలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరమునకు –	రు. 88-00	95-20
ఆరు మాసములకు –	రు. 44-00	47-60
3 మాసములకు –	రు. 22-50	24-30
1 మాసమునకు –	రు. 7-50	—

ఉదయం
హైదరాబాదు
గురువారం
20-5-1976
THE ANDHRA PATRIKA
Regd.H/HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 63
సంచిక : 47
పుటలు : 6
వెల : 25 పైసలు

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు

	మ్యూస్ ఏజెంటు ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
సంవత్సర చందా	31-20	33-80
అర్ధ సంవత్సర చందా	15-60	16-90
మూడు మాసములకు	7-80	8-45

మేనేజరు, ఆంధ్రపత్రిక

భారత్-పాకిస్తాన్‌లమధ్య నూతన సహకారశకం: ప్రధాని ఆశాభావం

న్యూఢిల్లీ, మే 20 : ఇస్లామాబాద్ చర్చలు విజయవంతంగా ముగియడం భారత—పాకిస్తాన్‌ల మధ్య సరియైన అవగాహన వాతావరణానికి, ఫలప్రదమైన సహకార శకం ప్రారంభం కావడానికి దారితీయగలదన్న ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వెల్లడించారు.

పాకిస్తాన్ ప్రధాని శ్రీ భుట్టో నిన్న ఉదయం విమానంలో భారత్ మీదుగా ఉత్తర కొరియా, చైనాలకు వెళ్తుతూ పంపిన సందేశానికి సమాధానంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పై విధంగా ఆశాభావాన్ని వెల్లడించారు.

ఇస్లామాబాద్‌లో కుదిరిన ఒప్పందానికి తమ దేశము అంగీకరించిన తేదీలోగా —మే 17—24— అయినా జరుపుతుందని శ్రీ భుట్టో శ్రీమతి గాంధికి హామీ యిచ్చారు. ఉభయదేశాల మధ్య సామరస్య సంబంధాల వాతావరణ మేర్పడటానికి దోహదం చేస్తుందన్న అభిప్రాయాన్ని తెలియిచ్చారు.

ఇటీవల భారత ప్రతినిధివర్గం ఇస్లామాబాద్ వెళ్లడానికి ముందు, శ్రీ భుట్టో విమానం భారత్ మీదుగా వెళ్లడానికి అనుమతిని పాకిస్తాన్ కోరింది. భారత్ వెంటనే అందుకు అనుమతించింది.

శ్రీ భుట్టో తమ సందేశంలో శ్రీమతి గాంధికి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

పారిశ్రామికులకు శ్రీ బసిరెడ్డి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 19 : పారిశ్రామికులకు ప్రభుత్వం కలకాలం సౌకర్యాలు, మినహాయింపులూ ఇస్తూ ఉండదనీ, అని ఉన్న కాలంలోనే వాటిని కలవారు చక్కగా వినియోగించు కొని పరిశ్రమలు నెలకొల్పి, తమ సిరిసంపదలను, రాష్ట్ర భాగ్యసంపదలను ఇతోధికంగా వృద్ధి చేసుకోవాలని పరిశ్రమల మంత్రి శ్రీ పెంచికల బసిరెడ్డి ఇవాళ హెచ్చరించారు.

మంత్రి జీడిమెట్లలో ఒక రొట్టెం పరిశ్రమ కేంద్రానికి ప్రధాన అతిథిగా విచ్చేసి పై సలహా ఇచ్చారు.

ప్రజలు కుటుంబ నియంత్రణను పాటించాలనీ, కన్నపడి కిట్టుబాటుతో పని చేసి దేశ సంపదను అన్నిరంగాలలో వృద్ధిచేసి తోడ్పడాలన్నారు. ఈ సంస్థ వృద్ధిలోకి రావాలన్నారు.

పరిశ్రమల వసతులు కల్పించే సంస్థ అధిపతి శ్రీ వి. పి. రామారావు జీడిమెట్లలో 86 షెడ్లు నిర్మించామనీ, 93 స్థలాలు కేటాయించారనీ, వాటిని పారిశ్రామికులు వినియోగించు కోవాలన్నారు

రొట్టెల కర్మాగార యజమాని శ్రీ మెంపరాజు సజ్జాని అభినందనలు తెలిపారు.



హైదరాబాద్ (జూబ్లీ హాల్)లో మూడు రోజులు జరిగే పశుగణాభివృద్ధి, పాడి పరిశ్రమ అధికారుల సమావేశానికి 19 న ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం.

రంగపూర్ ఖగోళ కేంద్రం ఆధునీకరణ కార్యక్రమం

హైదరాబాద్, మే 20 : రంగపూర్ ఖగోళ పరిశోధనా కేంద్రం ఆధునీకరణ జరుగనున్నదని ఆ కేంద్రం డైరెక్టరు డా. కె. డి. అభ్యంకర్ నిన్న చెప్పారు.

ఆగ్నేయ ఆసియాలో కెల్ల పెద్దదైన 48 అంగుళాల దూరదర్శిని యీ కేంద్రంలో వుంది. ఈ కేంద్రం ఆధునీకరణ కార్యక్రమాలు రెండేండ్లలో పూర్తి కావడానికి రు. 20 లక్షల ఖర్చవుతుంది. అప్పుడు నక్షత్ర మండలాలను, క్వాసార్లను ఫోటో తీయడం, దూరదర్శినితో పరిశీలించడం సాధ్యపడుతుందని డా. అభ్యంకర్ చెప్పారు.

ఈ కేంద్రం ఆధునీకరణ కార్యక్రమాలకు యు. జి. సి. డబ్బు సమకూరుస్తున్నది.

రంగపూర్ ఇక్కడికి 56 కిలోమీటర్ల దూరంలో వుంది.

6 అడుగులతాబేలు

విశాఖపట్నం, మే 20 : ఇక్కడ ఆరు అడుగుల పొడవు, 4వర అడుగుల వెడల్పు ఒక టన్ను బరువు వున్న తాబేలును నిన్న బీచ్ రోడ్డులో పట్టుకున్నారు.

"జూ" అధికారులు ఆరుగురు జెస్తల సహాయంతో యీ తాబేలును ఇందిరాగాంధి జువలాజికల్ పార్కుకు తీసుకువెళ్లారు.

తాబేలు ఆడదని, గుడ్లు పెట్టడానికి ఇసుకతిన్నెలు దాటి వచ్చి వుండవచ్చని, ఇది బయట బ్రతకడం కన్నదని ఆంధ్ర విశ్వవిద్యాయానికి చెందిన, సముద్ర జంతు శాస్త్రజ్ఞులు చెప్పారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బాగుచేసే పట్టభద్రులు అవసరం: ముఖ్యమంత్రి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 19 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇవాళ జూబిలీ హాలులో పశుగణాభివృద్ధి, పాడి పరిశ్రమ అధికారుల సభను ప్రారంభిస్తూ ప్రభుత్వోద్యోగాల కోసం ప్రాకులాడే పట్టభద్రులను గాక తమకార్లకు సీదా తాము నిలవ గలిగి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బాగు చేసేవారిని వృత్తి సాయి విశ్వవిద్యాలయం వారు తయారు చేయాలని సూచించారు.

కొత్త నీటి వనరులు వచ్చేచోట పంటలకు తోడు పాడి, మున్నూరు ఉపాధి కల్పనా పథకాలు రైతులకు తోడ్పడాలనీ, పనిచేసే వారుంటే ద్రవ్యాభావం అడ్డు రాదనీ ఆయన సూచించారు.

పదేళ్ల తర్వాత ఈ అధికారుల సభ ఇప్పుడు సురల సమావేశం అవుతోందంటే అధికారులకు ఉన్న శ్రద్ధ వెల్లడవుతోందని ముఖ్యమంత్రి చలోక్తి విసిరినప్పుడు సభ్యులంతా నవ్వారు. విశ్వవిద్యాలయం, పాడి, పశుగణాభివృద్ధి శాఖలు ఎంతవరకు తమ కర్తవ్యాన్ని పాలించాయో మూడు రోజుల సమావేశంలో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. విశ్వవిద్యాలయంలోనూ పాడి, కోళ్ళ, పందుల పరిశ్రమ కేంద్రాలు పెట్టి విద్యార్థులకు ఆయా లాభాలు ముట్టేట్టు చేస్తే, బయటకు వచ్చాక వారికి వాటిల్లో ఆసక్తి కలగడమే గాక, ఇతరులకు కూడా తోడ్పడ గల సత్తా వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. విశ్వవిద్యాలయంలో పాట్య ప్రణాళికను జీవనోపాధి కల్పించేదిగా మార్చాలనీ, పట్టి భవనాలు కట్టుకొని శాస్త్ర పాఠాలు చెప్పుకుంటే లాభం లేదన్నారు.

ఈ మూడు సంస్థలూ సైనవే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉన్నదనీ, పద్దెనిమిది వందల కోట్ల రూపాయల ఉక్కు పరిశ్రమ పదివేల మందికి ఉపాధి కల్పిస్తే, అదే మొత్తాన్ని గ్రామాల్లో పాడి, పశుగణాభివృద్ధిపై వెచ్చిస్తే లక్షల మందికి జీవనోపాధి కల్పించగలమన్నారు. అల్లా అని ఉక్కు కర్మాగారం వద్దని గాదని, అదీ రావచ్చనీ అన్నారు. సన్నకారు రైతుల సహాయం, వర్షాభావ ప్రాంతాల సహాయ పథకం, ఆరు సూత్రాల పథకం, గిరిజన ప్రాంతాల పథకాలు కింద కోట్లరూపాయలు ప్రభుత్వం వెచ్చిస్తోందనీ, కొత్త ప్రాజెక్టులు వచ్చే నాగార్జున సాగర్ మునగ్గు చోట్ల, పాడిపరిశ్రమలు, మహబూబ్‌నగర్, అనంతపురం, కడప, కర్నూలులో గ్రామీణ పరిశ్రమ, హైదరాబాద్, మెదక్ జిల్లాల్లో పాడి పరిశ్రమను, గ్రామాల్లో కోళ్ల పరిశ్రమ వృద్ధి చేసుకొని సిరిసంపదలు పెంచుకోవాలన్నారు. వచ్చి గడ్డి పశువులకు ఉపయోగపడేది పెంచి రైతులకు తోడ్పడాలనీ, రైతులు పడేది లాభమో తెలుసుకునే స్థితికి వచ్చారనీ, వారిలో ఆత్మవిశ్వాసం కలిగించాలనీ విన్నవించారు.

సభకు అధ్యక్షత వహించిన పశుగణాభివృద్ధి శాఖమంత్రి శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి సమంగాన్ని మంత్రి శ్రీ కేశవులు చదివారు. మంత్రి సమంగములో నిరు

(మిగతా 2 వ పేజీలో)

సి. డి. ఎస్. డబ్బుతో కార్మికుల రంగం

లోక్‌సభలో ఆర్థికమంత్రి ప్రతిపాదన

న్యూఢిల్లీ, మే 20 : కోటి మందికి పైగా ఉద్యోగుల నుండి నిర్బంధ డిపాజిట్ల (డి.పి.) పథకం క్రింద సేకరించిన రు. 1000 కోట్ల పెట్టుబడితో బదవ రంగాన్ని-కార్మికుల రంగాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనను ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం నిన్న లోక్‌సభ ముందుంచారు.

1976 ఆదాయపు పేతనాల నిర్బంధ డిపాజిట్ సవరణ బిల్లుపై జరిగిన చర్చను ముగిస్తూ, దేశంలో యిప్పుడు ప్రభుత్వ రంగం, ప్రైవేటురంగం, సమష్టిరంగం, సహకారరంగం అని వున్నాయనీ, కార్మికుల రంగం ఎందుకు వుండరాదని ఆయన అన్నారు.

బిల్లును 106—22 వోట్ల తేడాతో సభ ఆమోదించింది.

కార్మికుల రంగం ఏర్పాటు విషయమై ప్రభుత్వం ప్రాథమిక ఆలోచన చేసిందనీ, చాలా లాభదాయకమైన కొన్ని పరిశ్రమలను యీ రంగానికి కేటాయించడానికి తామేనో సిద్ధమేనని, దేశంలోని విదేశీ కంపెనీల బ్రాంచీల నుండి విదేశీ కంపెనీలు తమ పెట్టుబడిని తీసివేసుకుంటున్నాయనీ, గనుక విదేశీ కంపెనీల బ్రాంచీలను కూడా యీ రంగంలోనే చేర్చవచ్చునని శ్రీ సుబ్రమణ్యం చెప్పారు.

తమ ప్రతిపాదనను గురించి చర్చలకు ఆయన ప్రతిపక్ష సభ్యులను ఆహ్వానించారు. తమ ప్రతిపాదన పరిశ్రమల యాజమాన్యములో కార్మికులు పాల్గొనడాన్ని నిజంగా అర్థవంతం చేయడమే గాకుండా, పెట్టుబడి పెట్టడంలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొనేందుకు వీలు కల్పిస్తుందని ఆర్థికమంత్రి అన్నప్పుడు బిల్లును బలపరచిన వారు హర్షధ్వానాలు చేశారు.

ద్రవ్యోల్బణాన్ని అరికట్టేందుకు తాము తీసుకున్న చర్యలను పర్ర దృక్పథంతో గాకుండా మొత్తం జాతీయ ఆర్థిక వ్యవస్థ, దృష్టిని చూడాలని శ్రీ సుబ్రమణ్యం కోరారు. నిర్బంధ డిపాజిట్ల క్రింద పట్టుకున్న మొత్తాలకు సక్రమమైన రక్కాలు వున్నాయనీ, ఉద్యోగుల డబ్బును తిరిగి చెల్లించడంలో యిబ్బంది ఏమీ వుండదని హామీ యిచ్చారు. డి.పి., పెంచిన వేతనాలను పట్టుకోవడంలో మూడవ తరగతి ఉద్యోగుల కొనుగోలు శక్తి 14 శాతం, నాల్గవతరగతి ఉద్యోగుల కొనుగోలు శక్తి 15 శాతం పెరిగాయని తన్నారు. డి. పి. క్రింద పట్టిన వెయ్యి కోట్ల రూపాయలు తిరిగి చెల్లిస్తే, అది వాడకంలోకి పోయి చెల్లాచెద రవుతుందన్నారు.

అన్ని వర్గాల అసలు ఆదాయాన్ని పరిరక్షించటమే లక్ష్యం

అంతకుముందు బిల్లును ప్రతిపాదిస్తూ, దేశంలోని అన్ని తరగతుల శ్రమ అసలు ఆదాయం దెబ్బతినకుండా రక్షించటానికి ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని, నూతన కార్యక్రమం కింద పారదర్శక ఆర్థికాభివృద్ధి సాధించడానికి ఇది ముందడుగు అని ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం ఇవాళ లోక్‌సభలో పునరుద్ఘాటించారు.

ఈ బిల్లు కింద జూలై 6వ తేదీలో అంతం కావలసిన అదనపుకట్టు బడ్జెటు నిర్బంధ డిపాజిట్లు ఎలో సంవత్సరం పొడిగింప బడగలవు.

కార్మికుల వేతనాలు పెరగటం వల్ల ద్రవ్యోల్బణం ఏర్పడుతుందనేది ప్రభుత్వ వాదం ఎన్నడూ కాదని శ్రీ సుబ్రమణ్యం అన్నారు. కార్మికుల వేతనాలను రూపాయల లెక్కలో కాక ఆ రూపాయ ఏమి కొనగలదనే లెక్కలో పరిరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు.

1974 జులైలో ఒక ఉద్యోగి తన జీతంతో ఏమి కొనుగోలు జేయగలిగేవాడో అదే జీతంతో ఈనాడు ఎక్కువ సరుకును ఇంటికి తీసుకు వెళ్ళ గలుగుతున్నాడని ఆయన అన్నారు. నిర్బంధ డిపాజిట్ పథకం కింద తీసుకొన్న డబ్బును చట్టబద్ధంగా పేర్కొన్న విధంగా ఎడ్డీతో సహా తిరిగి చెల్లించడానికి ప్రభుత్వం కట్టుబడి వుంటుంది, అంటే అన్ని వర్గాల అసలు ఆదాయాలను రక్షణ కల్పించటం పరిరక్షణ ముఖ్యమైన విషయమని ఆయన చెప్పారు.

ప్రావిడెంట్‌ఫండ్ మొత్తంలో నుండి అవసరానికి కొంతమొత్తాన్ని తీసుకొనటానికి సంబంధించిన నిబంధనలు ఈ మొత్తానికి కూడా అనువర్తిస్తాయని ఆయన అన్నారు.

సర్పంచి ఇంట్లోనే మందుగుండు ఫ్యాక్టరీ!

బరోడా, మే 20 : సూరత్ తాలూకాలోని ఒక గ్రామంలో సర్పంచ్ ఇంట్లోనే చిన్న మందుగుండు ఫ్యాక్టరీని పోలీసులు కనుగొన్నారు.

పోలీసులు సర్పంచ్‌ని, మరో ఇద్దరిని అరెస్టు చేశారు. యంత్రాలను, తూటాలను ముడిసరుద్రాలను స్వాధీనం చేసుకున్నారు.

ముగ్గురినీ సిసార్ మేజిస్ట్రేటు ముందు హాజరుపరచారు. కానీ వారు జామీనుపై విడుదలయ్యారు.



1979 ఆఖరుకు 80 శాతం గ్రామాలకు విద్యుత్

హైదరాబాదు, మే 20: 1979 ఆఖరు నాటికి రాష్ట్రంలో 80 శాతం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా కాగలదన్న ఆశాభావాన్ని విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ బి. రాజారాం వెల్లడించారు.

నెల్లూరుజిల్లా గూడూరు సమితిలోని పుల్లెం గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ఈ నెల 17 న ప్రారంభోత్సవం చేస్తూ 500 అంతకు పైబడిన జనాభాగల గ్రామాలన్నింటికి విద్యుచ్ఛక్తి సరఫరా కాగలదని ఆయన అన్నారు.

నెల్లూరుకు చెందిన రు. 2.26 కోట్లు ఖర్చు కాగల విద్యుదీకరణ పథకాలు గ్రామీణ విద్యుదీకరణ సంస్థకు ఇంతకుముందే పంపామని, రు. 1.26 కోట్లు ఖర్చు కాగల పథకాలు రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి పరిశీలనలో ఉన్నాయని తెలియచేశారు. ఇంతవరకు ఆంధ్ర ప్రదేశ్‌కు గ్రామీణ విద్యుదీకరణ సంస్థనారు రు. 45 కోట్లు మంజూరు చేశారన్నారు.

రు. 6.4 లక్షల ఖర్చుతో మల్లం మినీ స్టేషన్ పథకం క్రింద మల్లం గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతోందని మంత్రి చెప్పారు. వెనుకబడిన వర్గాలవారు కుటుంబ నియంత్రణ పాటించాలన్నారు.

సభకు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. జనార్దనరెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ, విద్యుచ్ఛక్తి సరఫరా కార్యక్రమాన్ని సంతృప్తి కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలతో సమాసంగా పరిగణించాలే తప్ప దానిని వాణిజ్య దృష్టితో పరిశీలించరాదన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు ఇతోధికంగా ఇండ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

ఆ అనంతరం మంత్రి గూడూరుతాలూకాలోని నెచ్చెంబాక గ్రామంలో వీధి దీపాలకు విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరిస్తూ, 20 సూత్రాల కార్యక్రమం క్రింద కల్పిస్తున్న అవకాశాలను వెనుకబడిన వర్గాలవారు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన కోరారు.

ఆర్. టి. సి. బస్ లారీ ఢీ: 20 మందికి గాయాలు

నిర్మల్, మే 19: ఈ రోజు ఉదయం 8—30 గం. సుమారు 3కి.మీ. దూరంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద నిజామాబాదు వెళ్తున్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్మల్ డిపో బస్, పూర్తి లోడ్ తో నిర్మల్ వైపు వస్తున్న లారీ ఢీ కొన్నాయి. లారీ ముందుభాగం కుడివైపు డ్రైవర్ పేలడం వల్ల ప్రమాదం జరిగిందని తెలుస్తున్నది. రెండు బస్సు ఇంజన్లు పూర్తిగా చెడిపోయాయి.

దాదాపు 20 మందికి స్వల్పంగా గాయాలు తగిలాయి. కాని ఇద్దరు డ్రైవర్లతోసహా ఒక ప్రయాణికుని పరిస్థితి ఆందోళనకరంగావుంది. స్వల్పంగా గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టరుతో ప్రమాద స్థలానికి వెళ్లిన డిప్టీ కలెక్టరు శ్రీ ఎం. ఎ. సుందర్‌రాజు, తీవ్రంగా గాయపడిన వారిని ప్రత్యేక బస్‌ద్వారా నిజామాబాద్ ఆసుపత్రికి పంపి, మిగతా ప్రయాణికులకు ఇంకొక బస్ ఏర్పాటు చేశారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సోమయాజులు పర్యవేక్షణలో స్థానిక యస్.ఐ. శ్రీ పుల్లారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

500 మంది పె. కు. అభ్యర్థులకు శిక్షణ

న్యూఢిల్లీ, మే 20: షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు వర్తమాన సంవత్సరంలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారిని ఉద్యోగార్హులుగా తీర్చిదిద్దాలని, ఆవిధంగా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని కేంద్రం నిర్ణయించింది. శిక్షణ కాలంలో ఒక్కొక్కరికి వెంకు రు. 50 స్టయిఫండు ఇస్తారు.

రెంటచింతలలో 113 డిగ్రీలు

హైదరాబాదు, మే 20: నిన్నటి వాతావరణం వివరాలు :

అత్యధిక	41 సెం.	105.8 ఫా.
అత్యల్ప	26 సెం.	79.8 ఫా.
సరాసరి	16 శాతము	
విజయవాడ:—		
అత్యధిక	40 సెం.	104 ఫా.
అత్యల్ప	25 సెం.	77 ఫా.
రాజమండ్రి:—		
అత్యధిక	40 సెం.	104 ఫా.
అత్యల్ప	28 సెం.	82.4 ఫా.

రెంటచింతలలో 113 ఫా.
రామగుండంలో 111.2 ఫా.
డిగ్రీల ఉష్ణోగ్రత సమోదు అయింది.

కరీంనగర్‌లో ఈ యేడాది జిగురు కర్మాగారం ఏర్పాటు

విశాఖపట్నం, మే 20 : కరీంనగర్‌లో ఈ యేడాది జిగురు కర్మాగారం ఒకదానిని రు. 12 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేయాలని గిరిజన సహకార సంస్థ ఆలోచిస్తోంది. ఇందువల్ల గిరిజనుల అభివృద్ధి సాధ్యం కావడమే గాక, దేశానికి తగు మొత్తంలో విదేశీ మారకం లభించగలదు.

దీనిని రెండు దశలలో నెలకొల్పదలచిన గిరిజన సహకార సంస్థ జాతీయ సహకారాభివృద్ధి సంస్థను ఇందుకు రు. 10 లక్షల సమకూర్చమని ఇంతకుముందే కోరింది.

ప్రారంభంలో ఈ కర్మాగారంలో పని మనుష్యులే చేస్తారు. రెండుమూడేళ్ల తర్వాత యంత్రాల సహాయంతో పని సాగిస్తారు. జిగురును రకాల వారీగా వర్గీకరించి సరుకు నాణ్యాన్ని కాపాడడం ద్వారా గిరిజనులకు మంచి ధర గిట్టేట్టు చూడడం ఇందులో ప్రధానోద్దేశం.

ఏటా 9 నేల టన్నుల జిగురు సేకరించి వర్గీకరించి ఆరు నెల టన్నుల ఎగుమతి చేయాలని గిరిజన సహకార సంస్థ ప్రయత్నిస్తోంది. ఏటా 9 లక్షలు, ఎక్కువ భాగం విదేశీ మారకం సంపాదించగలనని ఈ సంస్థ భావిస్తోంది. దేశంలోనూ, విదేశాల్లోనూ నుంచి గిరాకీ ఉంది. అదిలాబాద్ జిల్లాలో ఎక్కువగాను, కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలలోని ఏజన్సీ ప్రాంతాలలోను, జిగురు లభ్యం అవుతుంది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో కూడా ఇది లభిస్తుంది.

రాష్ట్రంలో జిగురు సేకరణపై గిరిజన సహకార సంస్థకు గుత్తాధికారం ఉంది. 1972 నుంచి ఈ సంస్థ కోటి రూపాయల విలువ గల 34000 టన్నుల జిగురు సేకరించింది. ఈ కర్మాగారం ఏర్పాటు చేయడంతో మరింత మొత్తంలో దీనిని సేకరించాలని ఆలోచిస్తోంది.

ఇంతవరకూ ఇలా సేకరించి వర్గీకరించే జిగురును హైదరాబాదులో నేరం చేస్తే బొంబాయి, ఢిల్లీతర ప్రాంతాల వారు కొని ఎగుమతి చేసేవారు. ఎక్కువగా ఇది అమెరికా, ఫ్రాన్సు, జపానులకు ఎగుమతి అవుతుంది. విదేశీ మార్కెట్లలో టన్ను 8, 9 నేల పలుకుతుంది.

కారు ప్రమాదంలో ఆర్గురికి గాయాలు

వేములవాడ, మే 19 : సిరిసిల్లకు 8 కిలోమీటర్ల దూరంలో గల వెంకటాపూర్ గ్రామం వద్ద మహబూబ్ నగర్ జిల్లా వాస్తవ్యులు శ్రీ సేవ్‌రాజుకు చెందిన లంబా సిడర్ కారు 17వ తేదీ రాత్రి 12—30 గంటలకు ఒక చెట్టుకు గుద్దుకొనగా కారులోని ఆరుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలు తగిలాయి.

డాక్టర్ల కసాధ్యం సంగీతానికి సాధ్యం

లండన్, మే 19: సంగీతానికి గల అద్భుతశక్తులను గురించి అనేక కథలు ప్రచారంలో వున్నాయి. తాన్‌సేన్ పంటి మహాగాయకులు దీపకరాగం ఆలపిస్తే దివ్వెలు వెలగడం, మేఘ మల్హార్ ఆలపిస్తే వానలు కురవడం అని కథలు. వినడమేగాని చూసినవారులేరు.

అయితే అలాంటి సంఘటనలు యిప్పటికీ అక్కడక్కడ చెదురు చెదురుగా జరుగుతూనే వున్నాయి.

ఇటీవల లండన్‌లో అలాంటి విచిత్ర సంఘటన ఒకటి జరిగింది.

కాథరిన్ ఫిషర్ అనే పదేళ్ళ బాలిక ఒక స్టైకిల్ ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలో పడిపోయింది. 12 రోజులు కోమాలోవుంది. ఆమెకు స్మారకం తెప్పించటానికి లండన్ డాక్టర్లు చేసిన ప్రయత్నం ఫలించలేదు. డాక్టర్ల వైద్యంతో విసుగు చెందిన తల్లితండ్రులు తమ బిడ్డకు ఆమె యిష్టమైన సంగీతం వినిపించాలని నిర్ణయించారు. ఆ పిల్ల తన బాలెట్ క్లాసులోని పనియోగించే సంగీతంతో గల రికార్డులు హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళి కార్డర్‌పై వినిపించారు. 12వ రోజు కోమాలోవున్న కాథరిన్ పాట వినగానే కళ్ళు తెరిచింది. చిరునవ్వు నవ్వింది.

ఈ అద్భుతాన్ని గురించి హాస్పిటల్ డాక్టర్లు తాము చెప్పే దేమీ లేదన్నారు. అద్భుతాన్ని దిగ్భ్రమిగ్గా చూసుకున్నారు. ఒక స్మారక డాక్టర్ మాత్రం ఇలా అన్నారు.

'అస్మారక స్థితిలో అలసటలో పడి వున్న మస్తిష్కంలోని భాగాలను కొన్ని సమయాల్లో సుపరిచితమైన శబ్దాల ద్వారా, స్వరాల ద్వారా తిరిగి పనిచేయించవచ్చు'.

కాథరిన్ తల్లితండ్రులు మాత్రం ఇది 'సంగీతం సాధించిన అద్భుతం' అన్నారు.

తాష్కెంట్ చలనచిత్రోత్సవానికి భారత ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, మే 20: తాష్కెంట్‌లో జరుగనున్న 4 వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో పాల్గొనే భారతీయ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించే నిమిత్తం కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నిన్న ఇక్కడినుంచి బయలుదేరి వెళ్లారు. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలనుంచి ఈ ఉత్సవాలలో పాల్గొంటాయి.

సమాచార ప్రసారశాఖ కార్యదర్శి శ్రీ ఎన్. ఎం. కౌల్. సి. బర్నీ, చలనచిత్రోత్సవ డైరెక్టరు శ్రీ ఎ. కె. వర్మ, చలనచిత్ర పరిశ్రమ ఆర్థిక సహాయ సంస్థ అధ్యక్షుడు శ్రీ జగదీష్ పరీక్ ఈ ప్రతినిధి వర్గంలో ఉన్నారు.

శ్రీ తరుణ్ మజుందార్ బెంగాలీలో తీసిన "సంసార్ సమంతే" శ్రీ జి. వి. అయ్యర్ కన్నడంలో తీసిన "మాంసాగేలే" అనే రెండు ఫీచర్ ఫిల్ములు, "సేవ్ ఫ్రమ్ సెర్చిలైట్ మేన్", "దుముయంతి డోషి", "పెయింటర్ ఆఫ్ ది పీపుల్" అనే సినిమాలు డాక్యుమెంటరీలు ఈ చలనచిత్రోత్సవంలో భారత్ ప్రదర్శించబోతోంది.

20 అంశాల కార్యక్రమంపై 180 డాక్యుమెంటరీలు

20 అంశాల లక్ష్యాల కార్యక్రమం మాధ్యమంగా 180 డాక్యుమెంటరీలు నిర్మించారని అధికార వర్గాలద్వారా తెలియ వచ్చింది.

గత ఏప్రిల్‌లో 28 సంవత్సరాలు నిండిన ఈ డివిజన్ దేశంలో ఎన్నో డాక్యుమెంటరీలు నిర్మించింది. 15 భారతీయ భాషలలోను, ఇంకెన్నో విదేశీ భాషలలోను 39000 ప్రింట్లను ప్రదర్శిస్తోంది. దేశంలో 8000 కు పైగా వున్న సినిమా హాళ్లలో ప్రతి వారం సుమారు 4 కోట్ల మంది పైచిలుకు వీటిని చూస్తున్నారు.

వెస్టిండీస్‌చే దక్షిణాఫ్రికా రోడీసియాలలో పర్యటించిన క్రికెట్ టీమ్‌ల బహిష్కరణ

పోర్ట్ స్పెయిన్ మే 19: దక్షిణ ఆఫ్రికాలో కానీ రోడీషియాలో కానీ అధికారికంగా పర్యటించిన విదేశీ క్రికెట్ బృందాన్ని తమ వారసత్వ వెస్టిండీస్‌లో క్రీడల నిమిత్తం అనుమతించబోమని ఒక బహిష్కరించాలని వెస్టిండీస్ క్రికెట్ కంట్రోలు బోర్డు నిర్ణయించింది.

బోర్డు మూడు రోజుల సమావేశం అనంతరం విడుదల చేయబడిన ఒక ప్రకటనలో ఈ విషయం వెల్లడిత చేయబడింది. బహుదేశాల ఆటలగెలలో కేవలం ప్రతిభ ప్రాతిపదికపై ఎన్నిక చేయబడిన బృందాలను పంపడానికి మాత్రం ఈ బహిష్కరణ నిబంధన వర్తించదని ఈ ప్రకటన సవరించింది.

వెస్టిండీస్ క్రికెట్‌బోర్డు క్రింద కిచ్చే దక్షిణ వెస్టిండీస్‌దేశాల క్రికెట్ క్రీడాకారులు దక్షిణ ఆఫ్రికాలోగానీ, రోడీషియాలోగానీ క్రికెట్ ఆడినా, క్రికెట్‌లో కోచింగ్ యిచ్చినా, అటువంటి వారిని బోర్డు అధ్యక్షుల దేశంలో కానీ, విదేశాలలో కానీ నిర్వహించబడిన క్రికెట్ టెస్ట్ మ్యాచీలలో పాల్గొనివ్వరు. జరుగబడినికూడ ఈ ప్రకటన స్పష్టం చేసింది.

సూపర్ థర్మల్ కేంద్రం స్థాపనకు ఋణాలు

భోపాల్, మే 20 : రాష్ట్రంలో సూపర్ థర్మల్ కేంద్రం స్థాపనకు ఋణాలు యివ్వవలసిందిగా కేంద్రమును కోరడానికి మధ్య ప్రదేశ్ మంత్రివర్గం నిన్న నిర్ణయించింది.

రోజువారీ కూలీలకు సైతం పరిహారం చట్టం వర్తింపు: రఘునాథ రెడ్డి వివరణ

న్యూఢిల్లీ, మే 19: యజమానుల వృత్తి వ్యాపారాలకు సంబంధించిన పనులలో నియమింపబడే రోజువారీ కూలీ తీసుకునే కార్మికులకు కార్మికుల పరిహార చట్టం క్రింద ఇవ్వబడే సౌకర్యాలు లభిస్తాయనీ, ఇతరులా నియమింపబడిన వారికి మాత్రమే దీనిని వర్తించదని నేడు లోక్‌సభలో కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి వివరించారు.

పరిహారాన్ని పెంచడానికి, నెలసరి వేతనం రు.

జాతీయ మెడికల్ కాలేజి, వరంగల్-506007

ప్రవేశపు ప్రకటన

1976—77 వ సంవత్సరమునకు ఇంటిగ్రేటెడ్ యం.బి.బి.ఎస్. మొదటి సంవత్సరములో ప్రవేశము కొరకు కోరిన అన్ని సర్టిఫికేట్లతో దరఖాస్తు పత్రములు దాఖలుచేయు చివరి తేది 1976, మే నెల 20 నుండి 1976 జూన్ 21 వ తేది సాయంత్రం 5.00 గంటలవరకు పొడిగింపబడినది.

ప్రిన్సిపాల్.

భారత ప్రభుత్వము

డిపార్టుమెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ

మద్రాసు అటామిక్ పవర్ ప్రాజెక్టు

ప్రకటన నెం. 5/76

ఈ ప్రాజెక్టునందు యీ దిగువ తెలిపిన ఉద్యోగములకు నిర్ణీత ఫారములలో జూన్ 20, 1976 నాడు లేక అంతకు ముందుగా చేరునట్లు దరఖాస్తులు కోరబడుచున్నవి.

కేటగిరీ — 1 : సైంటిఫిక్ ఆఫీసర్/ఇంజనీర్ ఎస్ సి.

అర్హతలు:—గుర్తింపబడిన యూనివర్శిటీనుండి మెకానికల్ ఇంజనీరింగ్‌నందు ఒక డిగ్రీ లేదా దానికి సమానము.

అనుభవము:—గ్రాడ్యుయేషన్ తరువాత నేషనల్ మరియు ఇంటర్‌నేషనల్ కోడ్స్ మరియు స్టాండర్డ్‌ల అనగా ఏ.ఎస్.టి.ఎం. ఏ. ఎస్. ఎం. ఇ. బి. ఎస్. మరియు బి. ఎస్. ల యొక్క వివిధములైన ప్రెజర్‌వెస్ల్, పైపింగ్ మరియు స్ట్రక్చరల్ పనుల క్వాలిటీ కంట్రోలు మరియు యిన్‌స్పెక్షన్ మరియు ఫాబ్రికేషన్ రంగము నందు కనీసం రెండేండ్ల అనుభవం. వెల్డింగ్ మరియు ఎన్. డి. టి. టెక్నిక్స్ నందు మంచి పరిజ్ఞానం వుండవలెను.

కేటగిరీ — 2 : సైంటిఫిక్ అసిస్టెంట్ 'బి'

అర్హతలు:—డిప్లొమా (ఎన్.ఎన్. ఎల్. సి. తరువాత 3 యేండ్లు లేక బి. ఎస్. సి. తరువాత 2 యేండ్లు) లేక భారత ప్రభుత్వముచే గుర్తింపబడిన మెకానికల్ ఇంజనీరింగ్‌నందు దానికి సమానం.

అనుభవము:—ప్రిసిషన్ డైమెన్‌షనల్ చెక్కింగ్, వెల్డ్ ఇన్‌స్పెక్షన్ మరియు మెషిన్డ్ మరియు స్ట్రాబికేటెడ్ మిశ్రమములు మరియు ప్రెషర్ వెసల్స్ మ్యూముగా ఎన్. డి. టి. టెక్నిక్స్ (రేడియోగ్రఫీ, మాగ్నెటిక్ పార్టికల్, అల్ట్రాసానిక్, లిక్విడ్ పెన్నెట్రాంట్ మరియు లీక్ వర్తిక్‌లు.) లో టెక్నిగుంయిందు ఒక ఏడాది అనుభవము.

కోరదగినది: మెకానికల్ (డ్రాయింగ్) నివరింపగల సామర్థ్యము కలిగియుండవలెను.

2. ఈ రెండు ఉద్యోగములకు జీతపు స్కేళ్లు, కనీస స్కేళ్లవర్తి వస్తువుదాగల మొత్తం రాబడులు, మరియు వయస్సు యీ క్రింద యివ్వబడినవి.

ఉద్యోగము	జీతము స్కేలు	మొత్తం రాబడి	వయస్సు (గరిష్ఠ)
సైంటిఫిక్ ఆఫీసర్/ ఇంజనీర్ ఎస్.సి.	రూ. 700—40—900 ఇబి—40—1100—50—1300.	రూ. 976.50	తేది 1.8.76 నాటికి 30 యేండ్లు.
సైంటిఫిక్ అసిస్టెంట్ 'బి'	రు. 470—15—530 ఇబి—20—650—ఇబి—25—750.	655.70	1.11.76 నాటికి 30 యేండ్లు

గమనిక: (i) షెడ్యూలు కులము/షెడ్యూల్డు తెగల అభ్యర్థుల విషయంలో వయోపరిమితి 5 యేండ్లు సడలింపబడును. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో 35 యేండ్ల వరకు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వములోవారు చేసిన సర్వీసునకు వయోపరిమితి సడలింపబడును. ఇందుకు సంబంధించిన రంగములందు అత్యంత అనుభవము గలిగి హెచ్చు అనుభవముగల అభ్యర్థుల విషయంలో కూడా వయో పరిమితులు సడలింపబడును. మరియు నిబంధనల క్రింద అనుమతించు మేరకు మాజీ సైనికులకు కూడా సడలింపబడును.

(ii) హెచ్చు విద్యార్హతలుగల వారి విషయంలో అనుభవము సడలింపబడును. జేసీక్ విద్యార్థులు మాత్రం సడలింపబడవు. కేటగిరీ 2 నకు డిగ్రీ కలిగియున్నవారు అర్హులుకారు.

(iii) దరఖాస్తు చేసిన ఉద్యోగమునకు సరిపోని అభ్యర్థులు దిగువ గ్రేడులకు సరిపోయిన పక్షంలో పరిశీలింపబడుదురు.

(iv) హెచ్చు అనుభవముగల అభ్యర్థులకు హెచ్చు ప్రారంభ జీతము ఇచ్చుటకై ఆలోచింపబడుదురు.

(3) ఎన్నికైన అభ్యర్థులకు జీతము మరియు అలవెన్సులు కాకుండా అదనముగా లైసెన్సు ఫీజు (ఇంటి అద్దె) కొన్ని యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యము మరియు ఉచిత నీటి సౌకర్యములతో డి.ఎ.ఇ టవున్‌షిప్‌నందుగల ప్రభుత్వ సౌకర్యములు పొందుటకు అర్హులు.

(4) దరఖాస్తుదారులందరు తాము ఏ ఉద్యోగము యొక్క కేటగిరీకి దరఖాస్తు చేయుచున్నది దరఖాస్తు ఫారమునందు స్పష్టముగా గుర్తింపవలసిందిగా కోరబడుచున్నారు. పైన ఉదహరించిన అర్హతలతో సమానముగా గుర్తింపబడిన అర్హతలుగలవారు తాము అర్హులమని తోచిన యెడల దరఖాస్తు చేయవచ్చును.

(5) దరఖాస్తుదారులు తమయొక్క పూర్వపు అనుభవము మరియు చేసిన పనియొక్క స్వభావములను ఒక ప్రత్యేకమైన కాగితముమీద సంక్షిప్తముగా వారి దరఖాస్తుతో పాటుగా పంపవలెను. అట్లు చేయని దరఖాస్తులు తిరస్కరింపబడును.

(6) ఎన్నికొనబడిన అభ్యర్థులు కాల్పాకం (మద్రాసు నగరమునకు 85 కి. మీ. ల దూరంలో వున్నది) వద్ద ఉద్యోగమునందు నియమింపబడుదురు. వీరు భారత దేశమునందలి ఏ యితర ప్రాంతములకుగాని లేదా డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీకి చెందిన ఏ అనుబంధ యూనిట్లకు ఆ యా సమయములకు అనుగుణంగా మార్చబడు షరతులకు లోబడి యుండవలెను.

(7) సైంటిఫిక్ ఆఫీసర్/ఇంజనీర్ ఎస్.సి. ఉద్యోగమునకు ఇంటర్వ్యూనకు పిలువబడిన ఇతర ప్రాంతములలోని అభ్యర్థులకు రాకపోకలకు రెండవ తరగతి రైలు చార్జీలు ఇవ్వబడును. సైంటిఫిక్ అసిస్టెంటు 'బి' ఉద్యోగమునకు ఇంటర్వ్యూనకు పిలువబడిన వారికి ఎట్టి విధమైన రైల్వే చార్జీలు ఇవ్వబడవు. ఎస్. సి./ఎస్. టి. అభ్యర్థులు ఏ ఉద్యోగమునకు ఇంటర్వ్యూనకు పిలువబడినప్పటికి నిబంధనల ననుసరించి టి. ఏ. ఇవ్వబడును.

(8) ప్రతి దరఖాస్తుతోపాటుగా తిరుగు జమదాని క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరును అకౌంట్సు ఆఫీసర్, మద్రాసు అటామిక్ పవర్ ప్రాజక్టువారికి చంగల్పట్టు పోస్టాఫీసునందు చెల్లింపబడునట్లు, సైంటిఫిక్ ఆఫీసర్/ఇంజనీరు ఎస్.సి. ఉద్యోగమునకు రు. 5 (షె. కు./షె. తె. ం అభ్యర్థులు రూ. 1.25) మరియు సైంటిఫిక్ అసిస్టెంటు (బి) ఉద్యోగమునకు రూ. 2 (షె.కు./షె. తె. ం అభ్యర్థులు రూ. 0—50.) లను పంపవలెను.

(9) అశక్తులైన డిఫెన్సు సర్వీసు ఉద్యోగులు మరియు విధి నిర్వహణలో మరణించిన సైనికులపై ఆధారపడియున్న వారువ్వు తమ దరఖాస్తులతోపాటు పోస్టలు ఆర్డర్లు జత పర్చుటనుండి మినహాయింపబడిరి. సైంటిఫిక్ అసిస్టెంటు 'బి' ఉద్యోగమునకు దరఖాస్తుచేయు మాజీ సైనికులు పోస్టలు ఆర్డరును జతపర్చుట నుండి మినహాయింపబడింది.

(10) ప్రభుత్వము యొక్క ఉత్తరువుల ననుసరించి అశక్తులైన డిఫెన్సు సర్వీసు ఉద్యోగస్తులకు, మాజీ సైనికులకు మరియు షెడ్యూలు కులము మరియు షెడ్యూలు తెగల అభ్యర్థులకు ఉద్యోగములు రిజర్వు చేయబడును.

(11) దరఖాస్తు ఫారములు అడ్మిన్‌స్ట్రేటివ్ ఆఫీసర్, మద్రాస్ అటామిక్ పవర్ ప్రాజెక్టు, కాల్పాకం/603102 చంగల్పట్టుజిల్లా, తమిళనాడువారినుండి స్వంత అడ్రసుకల కవరు (25 సెం. మీ. × 10 సెం. మీ.) పైన 40 పైసల పోస్టలు స్టాంపులు అంటించి మరియు ప్రకటన నంబరు దరఖాస్తు చేయు ఉద్యోగము యొక్క కేటగిరీ నంబరును తెలియపరచి పొందవచ్చును.

(12) ప్రతి ఉద్యోగమునకు విడి విడి దరఖాస్తులు పంపవలెను.

(13) ప్రభుత్వమునందు పని చేయుచున్న లేక ప్రభుత్వ రంగమునందు పనిచేయుచున్న అభ్యర్థులు దరఖాస్తులు తమ పై అధికారుల్వారా పంపవలెను.

గమనిక:— ఆలస్యముగాను మరియు అసంపూర్తిగానున్న దరఖాస్తులు పరిశీలింపబడవు. దాఖలు పర్చిన దరఖాస్తు విషయంలో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

(14) పైన ప్రకటించిన ఉద్యోగములు భర్తీ చేయకుండు అధికారమును ప్రాజెక్టు రిజర్వు చేసికొన్నది.

(15) ఎట్టి విధముగాను ఏ పారము చేరకున్నను అర్హతగా భావింపబడును.

davp 645(54)/76

బ్యాంకుల పని సామర్థ్యం పరిశీలనకు సంఘం

లూధియానా, మే 18 : భారత్‌లో బ్యాంకుల పని సామర్థ్యాన్ని పరిశీలించటానికి రిజర్వుబ్యాంకు ఒకసంఘాన్ని నియమించింది.

రిజర్వుబ్యాంకు గవర్నర్ శ్రీ కె.ఆర్. పురి నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో ఈ విషయం తెలియజేస్తూ సెప్టెంబర్ నెలాఖరునాటికినివేదిక సమర్పించవలసిందిగాసంఘాన్నికోరామన్నారు.

ఎడ్డీ రేటు పెంచటంద్వారా కాకుండా నిర్వహణ సామర్థ్యాన్ని పెంచటంద్వారా సొమ్ము చేసుకోవలసిందిగా బ్యాంకులకు ఆయన సలహా యిచ్చారు.

సమాజంలోని దుర్బలవర్గాలకు అడ్వాన్సులు యిచ్చే విషయంలో వున్న పద్ధతులను సరళం చేస్తున్నామని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రిపిలుపు

(1 వ పేజీ తరువాయి)

ద్యోగులైన విద్యావంతులు పాడిపరిశ్రమలో ప్రవేశించాలన్నారు. కృష్ణా, హైదరాబాద్ ప్రాంతాల్లో పదేళ్ల క్రితం ప్రారంభించిన కేంద్ర పశుగణాభివృద్ధి ప్రాంతాల సంఖ్య పది అయినదనీ, 8 లక్షల 14వేల పశువులు అక్కడ ఉన్నవనీ, నెల్లూరు, నిజామాబాద్ మండలాలకు ఈ పథకం విస్తరిస్తోందన్నారు.

దూడలు, గొర్రెలు, కోళ్ల పెంపకం బాగా ప్రోత్సహిస్తున్నామనీ, ఇంత వరకు సాధించిన అభివృద్ధి విలువగట్టే పని ఒక సంస్థకు అప్పజెప్పి గలమన్నారు. కోళ్ల పరిశ్రమాభివృద్ధికి క్రయ విక్రయ సమాన్య నిర్వర్తించాలన్నారు. పేడతో ఇంధనం తయారు చేసే పరిశ్రమను ప్రోత్సహించాలన్నారు. తమ శాఖ పునర్వ్యవస్థీకరణ జరుగ గలదనీ, ప్రజలకు ప్రోత్సాహం ప్రభుత్వం ఇస్తుందనీ చెప్పారు.

శ్రీ పి. ఎల్. శివరాం స్వాగతం చెప్పారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా : సి. క్రిష్ణారావు పాడివంటల పరిశ్రమ లాభ సాటిగా చేయాలన్నారు. శ్రీ పి. ఏ. రత్నం పాడిపరిశ్రమ నష్టం లేకుండా రైతులకు లాభసాటిగా చేసే చర్యలు ఆచేకం తీసుకోవాలని సూచించారు. పశుగణాభివృద్ధి శాఖ డైరెక్టరు డా : బి. ఎ. షిరాడీ అభినందనలు తెలిపారు.

బస్సు-లారీ ఢీ : త్రయివరు మృతి

కడప, మే 19: బస్సును ఢీకొని లారీ తిరగబడిన కారణంగా త్రయివరు అక్కడి కక్కడ మరణించిన వార్త ఒకటి తెలియ వచ్చింది.

కడపకు సమీపంలోని పెండ్లిమర్రి పోలీసు స్టేషను పరిధుల్లోని యెర్రపాడుస్త్రం వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో సయ్యద్ జలాని భాషా అనే లారీ క్లీనరుకు కూడా గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది.

ప్రమాద వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ఒక ప్రయివేటు బస్సు త్రయివరు వెనక వచ్చే లారీ హోరున ఢీ, దానికి పోటీప్రదం కోసం బస్సును రోడ్డు ప్రక్కకు తప్పించాడు. లారీ బసును దాటి ముందువెళ్లే ప్రయత్నంలో బసు తో ఢీకొన్నది. వెంటనే తిరగబడి పోయింది.

సెక్షన్ 304 క్రింద కేసు రిజిస్టరుచేసి కమలాపురం పోలీసు ఇన్‌స్పెక్టరు దర్యాప్తు చేస్తున్నారు. [స్వ. వి.]

మిషనరీ

అన్ని రకములైన మరియు సైజులలో వర్క్‌షాపు, ప్రింటింగ్ ప్రెస్, స్పిన్నింగ్ యంత్రములు లభించును. వెంటనే సరఫరా ఇవ్వబడును. వాయిదాల కొనుగోలు పద్ధతి కూడ గలదు. MODI, 28/E, Post Office Street, Madras—1.

WANTED
Dealers/Stockists

In all important towns of Andhra Pradesh for a RENOWNED BRAND OF ELECTRODES. Good parties in the line having sound financial position need apply to Box No. 1012. C/o Andhra Patrika. Hyderabad—29.

ఇండియన్ పొటాస్ లిమిటెడ్
107, పార్క్‌లేన్, సికింద్రాబాద్ - 500003.

దరఖాస్తులకు ఆహ్వానము

ఆంధ్రప్రదేశ్ నందలి యీ క్రింది జిల్లాలో మ్యూరియేట్ ఆఫ్ పొటాష్‌నకు హోల్‌సేల్ డీలర్‌షిప్‌నకు (ఎరువుల ఉపయోగమునకు మాత్రమే) ప్రఖ్యాతి గల ఫెర్టిలైజర్ వ్యాపారులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

నెలవారి మరియు సాంవత్సరిక పద్ధతిపై వారు ఇవ్వగల గ్యారంటీ బాండ్ వివరాలను తెలియజేయగల వారు మాత్రమే దరఖాస్తు చేయవలెను. ఈ రంగమునందు వారికి గల అనుభవము, సంస్థాగత స్థితి, నిర్వహించుచున్న యితర వుత్పత్తులు, బ్యాంకు రిఫరెన్సు వగైరాలు తెలియజేయుచూ, తేదీ 25 మే 1976 నాడు గాని, అంతకుముందుగా గాని పంపవలెను.

జిల్లాలు

కర్నూలు	నిజామాబాద్	అదిలాబాద్
కడప	కరీంనగర్	ఖమ్మం
అనంతపురం	మెదక్	శ్రీకాకుళము
చిత్తూరు	మహబూబ్‌నగర్	విశాఖపట్నం

కార్మికులకు పరిహారం పెంపు

న్యూఢిల్లీ, మే 19 : పరిశ్రమలలో ప్రమాదాల పాలింగా కాని కొన్ని వృత్తి సంబంధమైన వ్యాధులవల్ల కాని శాశ్వతంగా పూర్తిగా అనిటివారైన కార్మికులకు, మరణించిన సందర్భాలలో ఇవ్వబడే పరిహారం కన్నా నలభై శాతం ఎక్కువ పరిహారం ఇవ్వబడుతుంది.

దీనికి తోడు కార్మికుల పరిహారచట్టం క్రింద ఇవ్వబడే సౌకర్యాలకు ఇప్పుడు మరి కొంత మంది కార్మికులు, వారి కుటుంబాలు అర్హులవుతారు. ఇట్టి సవరణ బిల్లును నిన్న లోక్‌సభ పరిశీలించింది. ప్రస్తుతం నెలకు రు. 500 దాకా వచ్చేవారికి మాత్రమే పరిహారం ఇవ్వబడుతున్నది. దీని నిప్పుడు వెయ్యిరూపాయలకు పెంచారు.

పరిహారాన్ని పెంచడానికి ఉద్దేశించబడిన ఈ బిల్లును లోగడ రాజ్యసభ ఆమోదించింది. చాన్‌వలా గని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఈ ప్రయోజనాలు విస్తరింపబడుతున్నది. బిల్లులోని అంశాలు క్రింద పేడు అక్టోబరు 1 నుండి అమలులోకి వస్తాయి.

కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి బిల్లులోని అంశాలను వివరించారు.

తేయాకు తోటల సవరణ బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, మే 19 : పని లేకుండా మూలపడి ఉన్న తేయాకు తోటల యాజమాన్యాన్ని కనీసం ఐదేళ్లపాటు స్వీకరించడానికి ప్రభుత్వానికి వీలు కలిగించే తేయాకు (సవరణ) బిల్లును లోక్‌సభ నిన్న ఆమోదించింది.

బిల్లుపై జరిగిన చర్చకు జవాబిస్తూ వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ ఈ తేయాకు తోటలను ఐదేళ్ల మొదలుకుని పదేళ్లదాకా నిర్వహించిన పిమ్మట, వాటిని ఇంతకాలంగా అవకతవకగా నిర్వహించినవారికి తిరిగి అప్పగించడం జరగదని పదేపదే హామీ ఇచ్చారు.

ఇప్పుడు స్వీకరిస్తున్న తేయాకు తోటలు జాతీయం చేయబడతాయని తానెప్పుడు ఇచ్చితంగా చెప్పలేనని, కాని ప్రభుత్వం ఐదేళ్ల తర్వాత తగు చర్యలను తీసుకోవచ్చునని ఆయన చెప్పారు.

తేయాకు తోటలను స్వీకరించాక వాటిని ప్రభుత్వ రంగానికి కానీ రాష్ట్ర ప్రభుత్వాలకు గాని సహకార సంఘాలకు కాని అప్పగిస్తుందని, ఆవసరమైతే పేరు నోసిన మంచి ప్రైవేటు సంస్థలకు కూడా వాటిని అప్పగించవచ్చునని ఆయన తెలియజేశారు.

మర పడవలకు రక్షణ భీమా

న్యూఢిల్లీ, మే 19 : ఓడలు, యంత్ర భారంతో పనిచేసే పడవలు మొదలైనవాటికి యుద్ధ ప్రమాదాల నుంచి కాపాడే భీమా పథకాన్ని ప్రభుత్వం ప్రకటించింది.

ఈ పథకం 1976 జులై 1 వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీమతి సుశీలా రోహతగి రాజ్య సభలో వెల్లడించారు.

ఈ పడవలకు యుద్ధ సంబంధమైన అన్ని ప్రమాదాల నుంచి కాక, అంతర్యుద్ధానికి సంబంధించిన ప్రమాదాల నుంచి కూడా ఈ భీమా పథకం భారతదేశానికి సంబంధించిన మరపడవలకు మాత్రమే పరిమితం.

జనరల్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ప్రవేశపెట్టిన నిబంధనలను అనుసరించి ఈ పాలసీలు ఆ యా కంపెనీలకు ఇస్తారు.

ఆకాశవాణి

గురువారం-మే20

హైదరాబాదు-ఎ

ఉ. 6—10 భక్తిరంజని 7—30 చిత్ర సీమ 8—25 జిల్లా సమాచారలేఖ, 8—30 ఎస్. రాజాషణ్ముగం:గానం.

మ. 12—05 ఎస్. రాజాషణ్ముగం:గానం 12—20 హిందీ పాటం 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చిత్రసీమ 1—20 పాడి పంట 1—30 గ్రామలక్ష్మి

సా. 5—30 సంస్కృత పరిచయం 5—45 ఎ. కె. పి. నటరాజన్:క్లారినెట్ 6—35 గ్రామసీమల 6—55 మాటా మంతి 7—15 ఇల్లు—వాకిలి రైతులేళా పలి, సినిమా పాట పాడి పశువులపోషణ లాభమే పరిచయం 7—45 ఈనాటి విషయం 8—00 నాటిక 8—15 పదాలు ఎస్. ఎస్. రమాదేవి 8—30 చిత్రగీంచవలెను 8—45 జానపద గేయాలు 9—30 త్రైమాసిక ప్రత్యేక నాటక కార్యక్రమం.

హైదరాబాదు-బి

ఉ. 9—05 కుమార్ గంధర్వ:గానం.

మ. 1—45 వాద్య సంగీత్ 2—00 ఫిల్మీగానా 2—30 శాస్త్రీయ సంగీత్ 2—50 సుగమ్ సంగీత్.

రా. 8—05 ఆజ్ కానాటక్ 8—25 వాద్య సంగీత్ 8—35 సుగమ్ సంగీత్ 9—00 బిస్మిల్లాఖాన్: షహనాయ్ వి. జి. జోగ్:వయోలిన్ యుగళం 9—30 నైరంగ్.

యువవాణి

ఉ. 7.05 కర్ణాటక సంగీతం 7—20 పాశ్చాత్య సంగీతం 7—50 రేడియో కళాశాల లేఖా సాహిత్యం పోరంకి దక్షిణామూర్తి ప్రసంగం చిత్రసీమ 8—30 యువవర్గిటికే తత్వాకేలియే ఫిల్మీ గానే.

సా. 5—30 ఉర్దూ కార్యక్రమం 6.10 కర్ణాటక సంగీతం 7—05 పల్లెపట్టు సర్పింగి యువజనమండలి సభ్యుల సమర్పణ చిత్రసీమ, వార్తాలహరి.

విజయవాడ

ఉ. 6—10 భక్తిరంజని:దేశభక్తిగేయం స్వాతి తిరునాల్ కీర్తనలు సన్నుతి గీతాలు 7—30 సంగీత శిక్షణ (జానియర్కిక) 7—45 చిత్రతరంగిణి 8—25 జిల్లా సమాచార లేఖ 8—30 వేల్మూరి వీరు సాహెబ్, నాజర్ మస్తాన్ సాహెబ్:నాదస్వర యుగళం.

మ. 11—45 చిత్రతరంగిణి 12—05 వేల్మూరి వీరు సాహెబ్, నాజర్ మస్తాన్ సాహెబ్, నాదస్వరయుగళం 12—40 కార్మికుల కార్యక్రమం (శ్రోతల ఉత్తరాలు, పాటలు, విజ్ఞాన విషయాలు 1—00 చిత్రతరంగిణి 1—20 పసిడి పంటలు 1—30 గ్రామలక్ష్మి 2—10 చిత్రతరంగిణి.

సా. 5—30 సంస్కృత పరిచయం 5.45 నజాకత్ అలీఖాన్, ఉస్తాద్ సలామత్ అలీఖాన్: గానం 6—30 యువవాణి 7—15 పంట సీమలు వ్యవసాయ వార్తావాహిని సమాధాన సరళి 7—45 హైదరాబాదువలె 8—00 నాటిక 8—15 వద్య పటనం 8—25 రసమాధురి 8—30 పిన్నా—పాగడ 8—35 వాద్య బృందం 9—15 రేడియోలో మాట్లాడాలి అయ్యగారి వీరభద్రరావుతో పరిచయం 9—30 త్రైమాసిక ప్రత్యేక నాటక కార్యక్రమం.

కడప

ఉ. 6—10 భక్తిరంజని: అధ్యాత్మరామాయణ కీర్తన 6—40 సుభాషితాలు చప్పలి వెంకటసుబ్బయ్య 7—30 కర్ణాటక సంగీతం: ఎ. మద్దులేటప్ప:గానం 8—30 చిత్రమంజరి.

మ. 12—05 చిత్రలహరి తోబుట్టువుల నుండి 1—00 కర్ణాటక సంగీతం: ఎ. మద్దులేటప్ప: గానం.

సా. 5—45 మధుర స్మృతి 6—50 రాయలసీమ ధరలు 7—15 పాడి పంటలు రైతుల ప్రశ్నలకు సమాధానాలు జానపద గేయం ఆవుల్లో, ఎద లక్షణాలు కె.పంధు సూదనరావుతో పరిచయం. 8—15 జానపద కవితా వ్యక్తీకరణలు కె. భాస్కర చౌదరి ప్రసంగం (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

మద్రాసు-ఎ

రా. 9—15 కాళిదాసుని రచనలలో స్త్రీ పాత్రలు ఎస్. ధర్మరాజన్ సంస్కృత ప్రసంగం.

మద్రాసు-బి

మ. 1—30 మహిళామండలి, సంక్షేమ కార్యకలాపాలు అంగవిహీనులకు: ఎస్. వల్లి: ప్రసంగం, ధరల అదుపు పోషకాహారం: డా. సుందరం ప్రసంగం, శ్రోతల లేఖలు.

మార్కెట్ ధరలు

బంగారం-వెండి ధరలు

హైదరాబాదు, మే 19 :—

వెండి కిలో	
—కొనుగోలు ధర	రు. 1225—00
అమ్మకపు ధర	1250—00
„ 10 గ్రాములు ధర	13—00
బంగారం తులం	
—కొనుగోలు ధర	రు. 600—00
తులం అమ్మకపు ధర	రు. 604—00

నూనెగింజల మార్కెట్

హైదరాబాద్, మే 19 : నూనెగింజల మార్కెట్టులో ఈ రోజు వేరుసెనగ ధరలు ఇట్లా వున్నాయి:

శనుదవు గింజలు 100 కి.	రు. 197—00
„ నూనె 10 కి.	రు. 39 00
„ పిండి 70 కి.	రు. 31—50
వేరుశనగ గింజలు 80 కి.	రు. 185—00
„ నూనె 10 కి.	రు. 45—00
„ పిండి 70 కి.	రు. 69—00

భారత ప్రభుత్వము

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

విశాఖపట్నం వద్ద వెట్ కొరకు పైల్ ఫౌండేషన్‌లు ఏర్పాటు చేయుటకై టెండరు ఫారములు జారీకై అర్హులైన కంట్రాక్టర్లనుండి తేది 25—5—1976వరకు చీఫ్ ఇంజనీర్, సదరన్ జోన్, పోర్ట్ సెయింట్ జార్జి, మద్రాసు—600009 వారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి. అందనా విలువ రూ. 4 లక్షలు. ఇతర వివరములకు తేదీ 19—5—1976 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 683(147)/76.

రాజస్థాన్ స్టేట్ లాటరీస్

16.5.76 తేదీన జరిగిన దినవారీ డ్రాఫలితాలు. 5 బహుమతులు ఒక్కొక్కటి రు. 500 లు.

ఏ—250504 బి—242580
సి—143574 డి—248592
ఇ—257631

ఇతర సీరీస్‌లలో ఇవే నెంబర్లపై ఒక్కొక్కటి రు. 50/ల వంతున 20 కన్సోలేషన్ బహుమతులు.

ఆదివారపు ప్రత్యేక బహుమతులు 25 రూ. 1000 — ఒక్కొక్కటి

ఏ—168237 బి—284529
సి 234151 డి 152526 ఇ 146540

డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్‌లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

అనంతపురం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

1976—77 సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు అనంతపురము కమిషనరుగారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని 5—6—76 తేది సాయంత్రము 4—00 గంటల వరకు స్వీకరింపబడును. టెండరు షెడ్యూలు రెండు రూపాయలు మునిసిపల్ ప్రెజిలో చెల్లించి 31.5.76 తేది లోపం పొందవచ్చును. టెండరు పెట్టదలచినవారు రు. 200 ధరావత్తు చెల్లించి టెండరు పెట్టవలెను. హాజరైన టెండరుదార్ల సమక్షములో అదినవే తెరువబడును.

(సం) యం. వెంకటనారాయణ
కమీషనరు & స్పెషల్ ఆఫీసరు.
తేదీ: 15.5.1976.

6వతరగతిలో ప్రవేశానికి కామన్ పరీక్షకు

ప్రశ్నోత్తరమాల
(అన్ని సబ్జక్టులలో)
S. C. E. R. T.
పాఠాలు ననుసరించి వ్రాయబడినది.
వెల రు. 3-50, పోస్టేజిఅదనం
శ్రీ రాఘవేంద్ర పబ్లిషింగ్ హౌస్,
విజయవాడ—1.

ప్రకటన

చిట్యాల (నల్గొండజిల్లా)లో ఆంధ్రపత్రిక, ఆంధ్ర పత్రిక వారపత్రిక, భారతులను వారి స్వంత బార్య శ్రీమతి విక్రయించుకొనుటకు ఎస్. శ్రీనివాస్ 18—5—1976 నుండి మా న్యూస్ పెండరుగా నియమింపబడినారు.

మేనేజరు,
ఆంధ్రపత్రిక

కర్నూలుమున్సిపాలిటీ-టెండరునోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు మరియు వస్తువులు సప్లయి చేయుటకు ఈ క్రింద సంతకము దారునిచే గాని లేక వారి అధికారము పొందిన మరొక వ్యక్తిచే గాని తేది 9.6.76 సాయంత్రము 4—00 గంటలకు నిర్ణీత ఫారములు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదే దినమున సాయంత్రము 4—30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూలుకు దరఖాస్తులను సదరు ఫారముల ఖరీదు సొమ్ములో తేది 29—5—76 వరకు అందుకొనబడును. సదరు తేది దాటిన తరువాతలందుకొనబడు దరఖాస్తులుగను నింపబడవు. టెండరు షెడ్యూలు 3—6—76 నుండి 8—6—76 వరకు జారీ చేయబడును. దరావత్తు సొమ్ము 8—6—76 తేది నాడుగాని అంతకుముందుగాని చెల్లించి సదరు రసీదును టెండరుకు జతపరుచవలెను. ధరావత్తు సొమ్ము క్రింద చెక్కులు అంగీకరించ బడవు.

వం నెం.	పని పేరు.	ధరావత్తు మొత్తము	టెండరు షెడ్యూలు ఖరీదు.	పనిపూర్తిచేయుటకు గడువు.
1.	1976—77 సంవత్సరమునకు ఆఐస్ మరియు బ్లీచింగ్ పౌడరు సప్లయి చేయుట.	రూ. 975	రూ. 10—30	1 నెం
2.	ధర్మపేటలో బి. టి. రోడ్డువేయుట.	515	5—15	1స్థిర నెలలు
3.	కోర్టురోడ్డులో ఎన్. జి. వో. భవనము నుండి మునిసిపిల్‌కోర్టు కాంపౌండు 64/34 వరకు బి.టి. రోడ్డువేయుట	588	5—15	1స్థిర నెలలు
4.	బస్టాండు దగ్గర గల మునిసిపల్ షెపు నెం. 52/213 ముందు తారు రోడ్డు వేయుట.	310	5—15	1స్థిర నెలలు
5.	35వ వీధిలో ఇం. నెం.35/1నుండి రామబొట్ల దేవాలయము వరకు తారు రోడ్డు అభివృద్ధి చేయుట.	310	5—15	1స్థిర నెలలు
6.	మునిసిపల్ గడియారము అనుపత్తి నుండి ఈ వినింగు సెంటరు వరకు తారు రోడ్డుకు అభివృద్ధి చేయుట.	625	5—15	1స్థిర నెలలు
		570	5—15	1స్థిర నెలలు

కర్నూలు :
తేది: 17—5—76

(సం) ఆర్. డి. రామచంద్రరావు,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు
కర్నూలు మునిసిపాలిటి, కర్నూలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంట్, ప్రాజెక్టుల విభాగము

సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎన్.ఎస్.పి. సర్కిల్, టేకులపల్లి, ఖమ్మం పోస్టు.

టెండరు నోటీసు నెం. 4/ఎస్.ఇ.(టి)/76-77 తేది 15-5-1976.

ఈ క్రింది పనులకు సీలు వేయబడిన విడివిడి టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగరు ఎడమకాలువల సర్కిలు వారిచే వారి కార్యాలయములో 23-6-1976 సాయంత్రము 3-00 గంటల వరకు స్వీకరించ

కావలెను

ఇంటర్, గ్రాడ్యుయేట్స్‌కు ఉద్యోగ అవకాశం. ఇంటర్వ్యూ తేదీ: 22-5-76 ఉ. 9 గంటలకు ప్రజ్ఞాకాన్సల్టెంట్సు, సోలంబాపేట, విజయవాడ 1.

ప్రకటన

ఇచట ఫైనాన్షియల్ కార్పొరేషన్, వీరాం 40 వడ్డీ పరిశుభులు

660 నిలకలవెంకటకోటయ్య, పరవరావుపేట
690 మాదేటినాగేశ్వరరావు & కోకొలుమాచి.
1467 దేవరపెట్టి రామకృష్ణ, యలకెళ్ళపాడు
1269 దాసు పెట్టి శ్రీనివాసరావు, లుంకొల్లు
1093 గెల్లి పుల్లారావు, గుంటూరు.

అజీర్ణం వల్ల మీరు బయపడుతున్నారా?

హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకొని - తిరిగి తినడం ప్రారంభించండి

హ్యూలెట్ & పవ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
కుర్లా బొంబాయి 400 070.
ఫోన్: 700 001.

H/119/NWS

కృష్ణాపశ్చిమ డెల్టా కొనప్రాంతానికి నీరు అడ్డంగొడితే శిక్ష

నిఘా సిబ్బంది నియామకం: మొదలు ప్రాంతాలకు జులై 6 నుంచి సేద్యపు నీటి సప్లయి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మే 19: కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాంతంలోని అయకట్టు కొన ప్రాంతంలో సాగునీరు అందకుండా కాలువ గట్టు కోసేసేవారిని, అతర అవాంఛనీయ చట్టవిరుద్ధ శిక్షించడం జరుగుతుందని, ఇటువంటి లక్ష్యాలను అరికట్టడానికి ఆకస్మిక దాడులు, తనిఖీలు చేసేందుకు అయకట్టు దగ్గర నిఘా సిబ్బంది (సర్వేయులు స్కౌట్) నియమించబడింది, ఈ శాఖ జయప్రదం కావడంలో పోలీసు సిబ్బంది, పి. డబ్ల్యు. డి, విభాగం సంపూర్ణ సహకారం గుర్తించి వారికి యిచ్చిందని, గుంటూరు జిల్లా ప్రాంతంలో ఇటువంటి గట్టు పీర్యాలు చెయ్యడం ఇదే మొదలు అని ఇక్కడ వ్యవసాయశాఖ ఉన్నత అధికారులు తెలియ జేశారు.

కొన ప్రాంతంవారికి నీరు ముందుగా అందితే ఎకరాకు రెండు బస్తాల అదనపు పంట పుంటుందని, వీరికి జూన్ 10వ తేదీ నుంచి సాగు నీరు ఇవ్వడం జరుగుతుందని ఆ అధికారులు వెల్లడించారు.

ముందు నీరు అందే మొదలు ప్రాంతాలకు జూలై ఆరవ తేదీనుంచీ సాగునీరు ఇవ్వడానికి ఇక్కడ జరిగిన వ్యవసాయ శాఖ ఉన్నత అధికారుల సమావేశంలో నిర్ణయం జరిగింది.

కొన్ని ప్రాంతాలకు ఇదివరకు జులై మధ్యలో నీరు యిచ్చేవారు. ఇప్పుడు దాదాపు ఐదువారాలు ముందుగా ఇస్తున్నారుకాని, వారికి సౌలభ్యం అందకుండా చేసేవారిని దండించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు.

పై సమావేశానికి వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టర్ శ్రీ పి. అమ్మిరాజు అధ్యక్షత వహించారు.

కొబ్బరి నూనె కలీకి శిక్ష

గన్నవరం, మే 19: ఇక్కడకు 14 మైళ్ల దూరంలో కల ఉయ్యూరులోని కిరాణా వర్తకుడు శ్రీ పుర వెంకట సుబ్బారావుకు కొబ్బరినూనెలో కల్తీ కలిపిన నేరానికాను రు. 2000 జరిమానా, 6 నెలల కఠినశిక్షలు శిక్షను స్థానిక జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ బి. పి. నరసింహారెడ్డి విధిస్తూ తీర్పునిచ్చారు. ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కృష్ణమూర్తి ఈ కేసు పట్టారు. (స్వ. వి.)

విజయవాడలో ప్రత్యేక తపాలా బిళ్ళ విడుదల

విజయవాడ, మే 19: లోకో మోటివు లపై తంతి తపాలా శాఖ వారి ప్రత్యేక స్టాంపులను దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ ఎం. ఎ. చారియన్ విడుదల చేశారు. భారత రైల్వేకు ప్రస్తుతం 8682 ఆవిరి ఇంజనులు 1702 డీజెల్ ఇంజనులు 729 విద్యుత్ ఇంజనులు ఉన్నాయి.

విజయవాడ డివిజనులోని సీనియర్ హెచ్చు మెయిల్ ఎక్స్‌ప్రెసు ప్రయాణరు శ్రీ ఆర్. సి. పయిల్‌రు లోకో మోటివుల ప్రత్యేక స్టాంపులుగల కవరును యిచ్చి శ్రీ చారియన్ సత్కరించారు.

తపాలా కార్యాలయాల సీనియర్ సూపరింటెండెంటు శ్రీ డి. కైలాస ప్రసాద్, ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు.

ఆర్. ఎం. ఎస్. సూపరింటెండెంటు శ్రీ వెంకటరాజన్ స్వాగతం చెప్పారు. గెజిటెడ్ పోస్టు మాస్టర్ శ్రీ పి. ఎస్. మూర్తి, వందన సమర్పణ చేశారు.

అనంతపురంలో కొత్త టెలిఫోన్ డివిజన్‌కై విజ్ఞప్తి

కర్నూలు, మే 19: అనంతపురం వద్ద కొత్త టెలిఫోన్ డివిజన్ ఏర్పాటు చెయ్యాలని కర్నూలు డివిజన్ టెలిగ్రాఫ్ ఇంజనీరింగు సిబ్బంది యూనియన్ల సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

కర్నూలు డివిజన్ త్వరలో విభజింపబడుతుందని, టెలిగ్రాఫులు మొదలు సాధన సామగ్రి కొరవడిన ఫలితంగా ఈ వేర్పాటు ఆవశ్యమైనదని సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ డివిజనల్ ఇంజనీరు శ్రీ లక్ష్మీ నారాయణ అన్నారు.

హిందూపురం, ధరవకొండ ఎక్స్‌ఛేంజీలు త్వరలో ఆటోమాటిక్ ఎక్స్‌ఛేంజీలుగా మార్చబడతాయని, గుంతకల్లు, కర్నూలు పట్టణాలలో డిస్పెన్సరీలు తెరవబడతాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

సభకు యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎం. వి. లక్ష్మీపతి అధ్యక్షత వహించారు.

అనంతపురం, హిందూపురం ఎక్స్‌ఛేంజీలలో ఎక్కువ సిబ్బందిని వేసి ఈ రెండు ఎక్స్‌ఛేంజీలకు భవనాలు నిర్మించాలని యూనియన్ కార్యదర్శి శ్రీ పి. సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

ఒక పరిశ్రమకు ఒకే యూనియన్ అనే ప్రభుత్వ సిద్ధాంతాన్ని ఈ సమావేశం బలపరుస్తూ తీర్మానించింది.

అంక్టాడ్ సభలలో భారత్ వైఖరి

న్యూఢిల్లీ, మే 19: ప్రస్తుతం నైరోబీలో జరుగుతున్న సమితి వ్యాపార, అభివృద్ధి సభ జయప్రదం కావాలని భారత్ కోరుకుంటున్నదని, అయితే భారతదేశపు జాతీయ ప్రయోజనాలకు, వర్ధమాన దేశాల ప్రయోజనాలకు ఎటువంటి కీడు వాటిల్లరాదని కేంద్ర వాణిజ్యమంత్రి ప్రొఫెసరు డి. పి. చటోపాధ్యాయ తెల్పారు.

ఈ సభల ఫలితంగా విజయవంతమైన పరిష్కార మార్గాలు, చర్చల ద్వారా విజయవంతమైన ఒప్పందాలు కుదురగలవని ఆశిస్తున్నామని, అందుకు శక్త్యనుసారం కృషి చేస్తున్నామని ప్రొఫెసరు చటోపాధ్యాయ నైరోబీలో నాల్గవ అంక్టాడ్ సభలో పాల్గొని తిరిగి వచ్చాక ఒక ఇంటర్వ్యూలో ఢిల్లీ దూరదర్శన్ ప్రతినిధికి తెల్పారు.

నుమిలారో ఇతర రాజ్యాలతోపాటు భారత్ ఎటువంటి వైఖరిని అవలంబించిందో అదే వైఖరిని భారత్ ఇప్పుడు కూడా అనుసరించిందని, భారత విధానంలో సరుకుల ఏర్పాట్లకు ప్రాధాన్యత ఇవ్వబడిందని ఆయన చెప్పారు.

వైద్య నిపుణులరాక!

చర్మవ్యాధులు, ఆస్తమా, ఒళ్లు బలహీనతలకు నివుణులు దూ ప్రధాన సిద్ధ వైద్యులు ఆర్. వి. రాజన్‌గారు ఆర్. ఎం. పి. (ఇండి.) (ఎన్. ఎం. పి.) క్రింది కేంద్రములకు ప్రతి నెల వస్తున్నారు. తామర, బొల్లి, మచ్చలు, మేహపుపుళ్లు, నవామేహం, ఆస్మా, దగ్గు, లొమ్ము పడిశం, బలహీనత, ధాతు బలహీనత జీవితమంతా లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పునుబుకొనండి. కన్‌సల్టింగ్ ఫీజు రు. 5. స్వయంగా కలుసుకోలేనివారు వి. పి. పి. ద్వారా మందులు పొందవచ్చును.

సంప్రదించువేళలు ఉ. 8.00 నుండి 12.00 & మ. 2.00 నుండి 4.00 వరకు

ప్రతి నెల		
19వ తారీఖు	హైదరాబాద్.	తాజమహల్ హోటల్, అబిడ్ రోడ్డు,
21వ „	రాజమండ్రి	శాంతి నివాస్, మెయిన్ రోడ్డు.
22వ „	తాడేపల్లిగూడెం	శాంతినివాస్, రైల్వేస్టేషన్ ఎదుట.
23వ „	విజయవాడ	మోడరన్‌కేఫ్, పటమాలంగం చౌక్
24వ „	గుంటూరు	ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్ రోడ్డు.
25వ „	నెల్లూరు	శ్రీ కోమల లాడ్జి, జి. జి. స్ట్రీట్.
26వ „	తిరుపతి	హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ దగ్గర.

KARTHIKEYA VAIDYASALAI
PALANI — 624 601. Tamilnadu.

మీరు తెలుసుకోవలసినది

ఇన్‌కంటాక్స్ ఇతర డైరెక్ట్ టాక్స్ చట్టాలలో ఇటీవల చేసిన మార్పులు

నెట్ వర్త్ అసెస్‌మెంట్:— మీ అంచనా ప్రకారం మీ మొత్తం ఆదాయం, నికర సంపద ఎంతయినప్పటికీ, దాని ఆధారంగా ఆదాయం పన్ను, సంపద పన్ను రిటర్న్ పంపుకునే ముందే మీరు చెల్లించాలి. ఈ విధంగా చెల్లించినట్లు చలాన రసీదు ప్రతినిరిటర్న్‌కు జతపరచాలి.

మెయింటెనెన్స్ అప్ అకౌంట్స్:— ఈ క్రింద పేర్కొన్నవారు విధిగా సరయిన ఖాతా పుస్తకాలు నిర్వహించాలి:—

1. లీగల్, మెడికల్, ఇంజనీరింగ్, ఆర్కిటెక్చరల్, అకౌంటన్సీ, టెక్నికల్ కన్‌సల్‌టెన్సీ లేదా ఇంటరియర్ డెకరేషన్ వంటి వృత్తులు నిర్వహిస్తున్న ప్రతి వ్యక్తి తమ ఆదాయం ఎంతయినా సరే:

2. తమ వ్యాపారం లేదా వృత్తిలో మొత్తం ఆదాయం రు. 25,000కు మించిన లేదా అకౌంటింగ్ సంవత్సరానికి ముందున్న మూడు సంవత్సరాలలో ఏ ఒక సంవత్సరంలో నయినా మొత్తం ఆదాయం రు. 2,50,000కు మించిన ఇతరులలో ప్రతి ఒకరు.

పర్మనెంట్ అకౌంట్ నంబర్:— మీకు ఇంతవరకు పర్మనెంట్ అకౌంట్ నెంబరు లేకపోతే ఫారము నెం. 49—ఎలో (రెండు కాపీలు) ఆదాయంపన్ను అధికారికి దరఖాస్తు చేయండి.

1. ఆదాయం పన్ను చెల్లించ నవసరం లేని గరిష్ట పరిమితికి మించిన ఆదాయంగలవారు 31.5.1976 లేదా అంతకు ముందు లేదా

2. పైన (1) మీకు వర్తించకపోయినా, మీ లావాదేవీలలో ఆదాయం రు. 50,000 మించుతుందనుకున్న పక్షంలో అకౌంటింగ్ సంవత్సరం ముగిసేలోగా.

క్లబ్బింగ్ ఆఫ్ ఇన్‌కం & వెల్త్:— ఏదయినా భాగస్వామ్యం ద్వారా మైనరుకు వచ్చే లాభాలను ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చే తండ్రి లేదా తల్లి ఆదాయంతో కలుపుతారు. కోడలుకు, లేదా కుమారుని మైనరు బిడ్డకు బదలాయించిన అసెట్స్, హిందూ అవిభక్త కుటుంబ ఆస్తిగా మార్పు చేయబడిన ఆస్తి నుండి లభించే ఆదాయాన్ని కూడా ఇటువంటి బదలాయింపు లేదా మార్పు చేస్తున్న వ్యక్తి ఆదాయానికి కలుపుతారు. ఈ విధంగా బదలాయించిన ఆస్తిని కూడా వ్యక్తిగిగల నికర సంపదలో కలుపుతారు.

వివరణలేని ఖర్చు:— కొత్త రిటర్న్ ఫారమ్ నెం. 2 ప్రకారం ఆర్థిక సంవత్సరంలో ప్రత్యేక ఖర్చు లేదా చెల్లింపుల గురించి వివరాలు ఇవ్వాలి.

సెటిల్‌మెంట్ కమిషన్:— సెటిల్‌మెంట్ కమిషన్ 1—4—1976 నుండి పని చేయడం ప్రారంభించింది. ఇన్‌కంటాక్స్ లైయబిలిటీని సెటిల్ చేసేందుకు ఫారమ్ నం. 34—బిలో, సంపదపన్నును ఫారం నం. డిఎ లో దరఖాస్తును (ఐదు కాపీలు) పంపుకోవాలి.

శిక్ష:— పన్నుల విషయంలో నేరస్థులకు శిక్షలు చాల కఠినంగా ఉంటాయి. కఠిన కారాగార వాసానికి బదులుగా జరిమానా విధించటం, లేదా మూడు నెలల లోపు జైలు శిక్షను తగ్గించేందుకు కోర్టులకు గల విచక్షణాధికారాన్ని తొలగించారు. రు. 1,00,000 కు పైగా ఉన్న మొత్తాల పన్నుకు సంబంధించిన నేరాలకు ఏడు సంవత్సరాల దాకా కఠిన కారాగార వాసం విధించవచ్చు.

అప్పీల్స్:— ఆదాయం లేదా సంపద పన్ను అసెస్‌మెంట్ ఆర్డరు మీద తగాదా లేనంత మేరకు పన్ను చెల్లించనంతవరకు అప్పీల్స్‌ను అనుమతించబోరు.

పన్ను చెల్లింపు:— ఏ పన్నయినా చెల్లించకుండా బుద్ధిపూర్వకంగా ఎగగొట్టినట్లయితే, శిక్ష లేదా వడ్డీ విధించి కేసు పెడతారు. బకాయి పన్నుల వసూలుకు, భర్తకు, భార్యకు, మైనరు బిడ్డకు, కోడలికి లేదా కొడుకు మైనరు బిడ్డకు బదలాయించిన ఏ ఆస్తినయినా జప్తుచేసి, అమ్మి వేయవచ్చు.

సర్వే అప్ సర్వే:— ఏదయినా శుభకార్యము, ఇతరములు జరిగినప్పుడు పెట్టిన ఖర్చు గురించి దర్యాప్తులు జరిపేందుకు ఆయా వ్యక్తుల వాంగ్మూలాలు రికార్డు చేసేందుకు వీలుగా సర్వే స్క్వాడు విస్తరించారు.

సర్చ్ అండ్ సీజర్:— ఒక వాహనాన్ని, నౌకను లేదా విమానాన్ని వెదకడంలో సర్చ్ సర్వన్, సీజర్స్ నిర్వహించేందుకు, ఇందుకు అధికారం ఇచ్చేందుకు డిపార్టుమెంటల్ ఆఫీసర్లకు అధికారాలు ఎక్కువ చేశారు. సర్చ్ సందర్భంగా అసెట్స్, డాకుమెంట్లు మొ.వి తనవికావని నిరూపించే వరకు ఏ వ్యక్తి వద్ద దొరికాయో ఆ వ్యక్తివిగానే వాటిని పరిగణిస్తారు. అప్పటికి చెల్లించులేనిన, అలాగే వేసిన పన్ను కోసం మాత్రమే గాక ఇటువంటి ఆదాయాన్ను, ఆస్తికి సంబంధించి విధించే వడ్డీ, జరిమానాలకు కూడా ఈ పట్టుబడిన ఆస్తులను జమకట్టుకోవచ్చు.

సహాయానికి సంప్రదించండి:

స్థానిక ఇన్‌కంటాక్స్ ఆఫీసులో పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు

జారీ చేసినవారు: డైరెక్టర్ ఆఫ్ ఇన్స్‌పెక్షన్ (పబ్లికేషన్స్ పబ్లిక్ రిలేషన్స్)
ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్, న్యూఢిల్లీ.

davp 76/74

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika P. Lasheer Bagh, Hyderabad-29. Editor S. Radhakrishna. Phones 36992, 35867.

ఈనాటి అవసరం

"ఉత్పత్తిని పెంచటం మాత్రమేగాదు; పంపిణీని మెరుగు పరచటం, సమాజవాద కార్యక్రమాన్ని కొనసాగించటం. అయినా దేశ సమైక్యతను కాపాడటం అన్నిటినీ మించిన అవసరం."

---ఇందిరా గాంధి.

దేశ నిర్మాణ కృషిలో నిరంతరం నిమగ్నులమవుదాం.

davp-76/38

గంటల పంచాంగం

శ్రీ నలనామ సం॥ వైశాఖమాస బహుళ సప్తమి 1976 మే సం : మే 20 గురువారం. బహుళ సప్తమి వ. 2—19, ధనిష్ఠ రా. 3—20 వర్జ్యం ఉ. 6—2 ల 7—44 కు.
1976వ సం : మే 21 శుక్రవారం బహుళ అష్టమి వ. 3—35, శతభిషం వ. 5—33, వర్జ్యం వ. 11—12 ల 12—57 కు.

పి. వెంకట శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొకరించిన
పరివార యుధిష్ఠిరుడు తన మనంబునకగు దా
నోలుకొని నవి పేయుటకునికి
పరిణయునకు పరమ ధర్మప్రతిపాదకుండెన్.
(మహాభారతము)

శ్రీమన్మన్మథ నామ సం. వైశాఖ బహుళ సప్తమి
గురువారం

పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు

పట్టణ ప్రాంతాలలో భూముల విస్తీర్ణం పరిమితి చట్టం మూలంగా గృహ నిర్మాణ కార్యకలాపాలు స్తంభించి పోయేట్టు చెయ్యరాదని, కేంద్ర గృహ నిర్మాణ శాఖమంత్రి శ్రీ కోత్త రఘురామయ్య హెచ్చరించారు. పట్టణ భూములపరిమితి పరిధిని సంబంధించిన కేంద్ర సమస్యపై సంఘ సమావేశంలో మొన్న జరిగినట్లూ, ఈ చట్టంవల్ల పట్టణాలలో గృహనిర్మాణ కార్యక్రమం అడుగే మందగించి పోయిందని కూడా ఆయన తెలియజేశారు.

చట్టం చేసే ముందు అన్ని విషయాలు జాగ్రత్తగా ఆలోచించి, రాష్ట్రాలలో విదురుకాగల అవకాశం ఉన్న చిక్కులను కొంతవరకైనా పరిహరించగలిగి ఉన్నట్లయితే ఇటువంటి పరిస్థితి ఏర్పడేది కాదు. గృహనిర్మాణాన్ని గురించి ఇలా ఆటంకాలను పడవలసిన అవసరం కూడా ఉండేది కాదు. కాని చట్టంలో హడావిడిగా చూపించిన నిబద్ధతనవల్ల ముఖ్యంగా పరిమితికి మైనబడివేగక, పరిధి తీరులోపలిన భూములు కూడా నిర్మితమైన అధికారి అనుమతి ముందుగా పొందడానికి అనుమతి కొనడానికి నీలి అడ్డగ, తాకట్టు వాకట్టుకు కూడా ఇదే పద్ధతి పాటించాలని అనడం వల్ల, దీనికి తోడు ఏ భూములను భవనాలను ఎప్పుడు ప్రభుత్వం తీసుకుంటుందో తెలియకపోవడంవల్ల ఒక రకమైన అయోమయావస్థకు దారి తీసింది. భవన నిర్మాణాల విషయంలో కూడా పరిమితులు, ఆంక్షలు విధించడంవల్ల ఆ కార్యకలాపం కుంటుపడింది.

ఈ ఇబ్బందులను గుర్తించే, ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం చట్ట నిబంధనలకు కొన్ని వివరణలు, లేదా మార్గదర్శక సూత్రాలు ప్రకటించింది. ఏ యే ప్రజాహిత ప్రయోజనాలకు, లేదా ప్రభుత్వ ఉపయోగానికి భూములను భవనాలను తీసుకోవాలో ఖచ్చితంగా నిర్దేశిస్తూ తతిమ్మ భూముల విషయంలో కాలయాపన లేకుండా అనుమతి మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. భవన నిర్మాణాల విషయంలో కూడా ప్రభుత్వం కొన్ని కొన్ని సందేహాలను నివృత్తి చేస్తూ భవన విసర్జనము. అంతస్తులు మొదలైన వాటిని గురించి కొన్ని సూచనలు చేసింది. ఇది సక్రమంగా అమలు జరిగినట్లయితే, ఇప్పటి చిక్కులు కొంతవరకైనా తొలగిపోగల అవకాశం ఉంటుంది.

గృహవసతి పెద్ద ఇబ్బందిగా ఉన్నదని అడిగేరిస్తూ కూడా, కొద్దీ గొప్పా సాగే గృహనిర్మాణానికి, ప్రతిబంధకాలు కల్పించడం పరిస్థితిని మరింత జటిలం చెయ్యడమే అవుతుంది. ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలకు లోబడి, సందర్భాన్ని గమనించి సదవగాహనతో, మానవతా దృష్టితో గృహ నిర్మాణ కార్యకలాపాన్ని ప్రోత్సహించే విధంగా అధికారులు వ్యవహరించాలని శ్రీ రఘురామయ్య హెచ్చరిస్తున్నారంటే, గృహనిర్మాణ మంత్రిగా పరిస్థితిని వారు పూర్తిగా అర్థం చేసుకున్నారు గనుకనేనని అనుకోవచ్చు.

శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రం

తూర్పు కనుమలలో ప్రవహిస్తున్న కృష్ణానదిపై శ్రీశైలం వద్ద నిర్మింపబడ్డ ఉప్పు జల విద్యుత్ కేంద్రం, మనరాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులలో ముఖ్యమైనది. నిర్మాణంలో ఎక్కువ జాప్యం జరిగిన ప్రాజెక్టులలో శ్రీశైలం ఒకటి. ఈ ప్రాజెక్టు నిర్మాణం తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో 1963 సంవత్సరంలో ప్రారంభింపబడింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి మొదట 38 కోట్ల, 48 లక్షల రూపాయలు వ్యయం కాగలదని అంచనా వేయబడింది. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం అనుకున్న ప్రకారం కొనసాగుతూ పుంటే, 1972 సంవత్సరానికి పూర్తి కాబడవలసింది. అవసరమైన కాలంలో తగినంత నిధులు అందక పోవడమే ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఎక్కువకాలం జాప్యం జరగడానికి ముఖ్య కారణం. దిగువసీలేరు, శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యం కావడం వలన, గత వాలుగైదు సంవత్సరాలుగ, మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొంత ఏర్పడి, 30 నుండి, 50 శాతం వరకు విద్యుచ్ఛక్తి వాడకంపై కోత విధింప వలసిన అవసరం ఏర్పడింది. తత్ఫలితంగా, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు తీవ్రమైన నష్టం వాటిల్లింది. అంతేగాక, ఇప్పుడీ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 180 కోట్ల రూపాయలకు పెరిగింది. ప్రాజెక్టు నిర్మాణానవసర వస్తువులైన ఉక్కు, సిమెంటు మున్నగు వాటి ధరలు విపరీతంగా పెరిగిపోవడం కూలీరేట్లు నానాటికీ అధికమవడం, దీనికి ముఖ్యకారణం. ఈ ప్రాజెక్టు నిర్మాణానికిప్పటివరకు 63 కోట్ల రూపాయలు ఖర్చు చేయబడింది. 1976—77 సంవత్సర రాష్ట్ర వార్షిక ప్రణాళిక బడ్జెటులో శ్రీశైలం ప్రాజెక్టుకు 25 కోట్ల రూపాయలు కేటాయించబడింది. గత సంవత్సరం కేటాయించబడిన దానికంటే ఇది 13 కోట్ల రూపాయలు ఎక్కువ. ఈ మధ్య, కేంద్ర ప్రభుత్వం దేశంలోని వివిధ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణాన్ని త్వరితగతి గావించడానికి అదనంగా 600 కోట్ల రూపాయలు కేటాయించింది. అందువలన, శ్రీశైలం ప్రాజెక్టుకు కేంద్రమండి అదనపు నిధులు అందవచ్చు. అంతేగాక, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి, విదేశీసహాయంకోసం కూడ మన రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ముఖ్యంగా సోవియట్ యూనియన్ ఈ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులపై ఎంతో ఉత్సాహాన్ని కనబరుస్తోంది. ఈదేశం నుండి ఒక సాంకేతిక నిపుణుల బృందం హైదరాబాదువచ్చి మన అధికార్లతోను, ఇంజనీర్లతోను సంప్రదింపులు జరిపింది. ఈవిధమైన విదేశీసహాయం కూడ లభించినదాడు, ఈ ప్రాజెక్టు నిర్మాణం మరింత శీఘ్రతరం చేయడానికి అవకాశం కలుగుతుంది.

ఈ విద్యుత్ కేంద్రానికి నీటిని సరఫరా చేయడానికి నిర్మించబడుతున్న 504 మీటర్ల పొడవు, 141 మీటర్ల ఎత్తుగల డామ్‌కు కుడివైపు సమారు 1400 అడుగుల దూరంలో విద్యుత్ కేంద్రం నిర్మించ బడుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు మొదటి దశలో 110 మెగావాట్ల ఉత్పత్తి శక్తి గల యూనిట్‌లను నెలకొల్పుతారు. రెండవ దశలో ఇటువంటి మరో మూడు యూనిట్‌లు నెలకొల్పబడతాయి. 141 మీటర్ల ఎత్తుగల డామ్ నిర్మాణానికి, నదీ ప్రవాహాన్ని మళ్ళించడానికి ఎంతో సాంకేతిక ప్రావీణ్యం ఉపయోగించ బడింది. ఈ పని 1967 సంవత్సరంలో నే ముగిసింది. రిజర్వాయరు నుండి విద్యుత్ కేంద్రానికి నీటిని సరఫరా చేయడానికి, 750 మీటర్ల పొడవు, 15 మీటర్ల వ్యాసంగల సొరంగం త్రవ్వకంకూడ పూర్తయింది. ఈ ప్రాజెక్టు రాష్ట్రం మధ్యలో నిర్మించ బడడంవలన, రాష్ట్రంలోని మిగిలిన విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల కంటె ప్రాముఖ్యతను కలిగివుంది. తెలంగాణా, రాయలసీమ, కోస్తా ఆంధ్ర ప్రాంతాలలోని, దూర ప్రాంతాలకు కూడ విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికి వీలవుతుంది. దీనివలన, విద్యుచ్ఛక్తి సరఫరాలో సాలీనా కలుగుతున్న నష్టాలలో సుమారు 50 లక్షల రూపాయల వరకు, అదా అవుతుంది. ఇప్పటి వరకు, ఈ ప్రాజెక్టు నిర్మాణం కేవలం వరదలు లేని కాలంలోనే కొనసాగబడుతోంది. అయితే కేరళలోని ఇడుక్కీ విద్యుత్ ప్రాజెక్టు వద్ద ఉపయోగింపబడిన కాంక్రీటు ముప్పుగు వస్తువులను చేరవేయడానికి ఉపయోగపడే పొడవైన త్రాటిని శ్రీశైలం ప్రాజెక్టువద్దకు తరలించడానికి కృషి జరుగుతోంది. దీనివలన వరదలు వచ్చిన సమయంలో కూడ ప్రాజెక్టు నిర్మాణం నిర్విఘ్నంగా కొనసాగుతుంది. యేడాది పొడుగునా నిర్మాణం చురుకుగా సాగి, అనుకున్న ప్రకారం 1978 సంవత్సరంలో మొదటి యూనిట్ ఉత్పత్తిని ప్రారంభించ డానికి దోహదం చేస్తుంది.

బులుసు రాధాకృష్ణమూర్తి

గ్రహణములు-ఆలయాలు

ఆర్యా, 29—4—76వ తేదీ అమావాస్య యందు సూర్య గ్రహణము సంభవించినది. ఆనాడు ఉదయంనుండి పురువాటి ఉదయం వరకు కొన్ని దేవాలయాలకు అసలు తెరువనే లేదు. దానికి బాధ్యులు ఎవరు? దేవాదాయ శాఖ వారా? లేక ధర్మ కర్తలా? ఆగమ శాస్త్రవేత్తలా? ఎందువలన ఏ ఆధారముతో ఈ విధంగా అర్థరాత్రి సమయం లేకుండా మూసినారో పత్రికా మిత్రులమైన తెలుప గలరు.

శ్రీ పంచరాత్ర ఆగమ ప్రకారము— శ్రీ ప్రళ్ళసంహితాప్రాయశ్చిత్త కాండే— : పురస్తాచ్చ వరస్తాచ్చ
గ్రహణే చంద్ర—సూర్యయో : ద్వినాడీకామ్ పరిత్యజ్య
నిత్య పూజాం ప్రకల్పయేత్ :
మహోత్సవ వాద్యోత్సవ వేణు
ద్విముహూర్తమ్ పరిత్యజేత్,,
తా : చంద్ర— సూర్య గ్రహణములు సంభవించి వప్పుడు గ్రహణ సమయమునకు ముందు 2 వాడులు [2 గడియలు]—48 నిముషములు., తరువాత 48 నిముషములు విడిచి నిత్య పూజలు జరిపింప వచ్చును. మహోత్సవ, ప్రభోత్సవ కల్యాణోత్సవములు మున్నగు వాటియందు 2 ముహూర్తములు—[ముహూర్తము—48 నిముషములు] గం. 1. 36 నిముషములు ముందు— మైనిక గం. 1—36 నిముషములు వదలి [అర్చన ఉత్సవాదులు జరిగించు కొనవచ్చును.

ఆగమ శాస్త్రముల యందిట్లుండగా నిత్యార్చనాదులు విధేయలు లేక ఆలయములు మూత పెట్టుట కలియుగ ప్రభావమా? ఆగమ శాస్త్ర ప్రకారము ప్రతిష్ఠాదులు జరిపింపని ఆలయాదులలో ఆగమ వ్యతిరేకముగా పై విధముగా మూసి వేయుట దేశ కోత్త కటమా. అట్లు మూసిన ఆలయములయందు సంప్రోక్షణము చేసి ప్రాయశ్చిత్త హోమాదులు జరుపవలసియున్నది.

అర్చకులకు— ఆలయ ధర్మకర్తలకు కార్య నిర్వహణాధికారులకు! భక్తులకు ముఖ్యముగ లోక మంగళ కరమగు విజ్ఞప్తి :

ఏ గ్రహణము కలిగినను— గ్రహణ కాలముతో కలిపి ముందు 48 నిముషములు, తరువాత 48 నిముషములు, వదలి తరువాత నిత్య పూజలు నెరవేర్చ వచ్చును. కళ్యాణోత్సవాదులయందు ముందు గం. 1—36 నిముషములు తదుపరి గం. 1—36నిముషములు వదలి ఉత్సవాదులు నిరాటంకముగా ఆగమ శాస్త్రరీత్యా నెరవేర్చుకొనుటకు ఏవిధమగు ఆటంకము లేదు.

శ్రీ పంచరాత్రి ఆగమ పరిషత్, అధ్యక్షుడు : దిట్టకవి లక్ష్మీ నరసింహాచార్యులు వాత్రా,—522003.

త్రాగేనీటి కరువు

అయ్యా, 1976 మే 1 వ తేదీన కోస్తాంధ్రోగ్రత పెరగడం, ఎడగాలి వీయడం, సర్కార్ ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్ళు కొత్త వేళల ప్రకారం నడవడం, ప్రారంభ మయింది. కాకినాడ నుండి బయల్దేరి వచ్చిన సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేసిన వారికి ఆ చందమంచి తమ చెంపకు కొట్టుకున్న వడగాలుల నలికలు పిడుగుగట్టుకొని పోయాయి. రైళ్ళ స్టేషనులలో చల్లని త్రాగునీరు "సరఫరా పరిస్థితి గోదావరి స్టేషన్ వరకూ బాగానే వున్నది. భీమవరం స్టేషనులో కుళాయల్లో భరించలేనంత వేడిగా "త్రాగే నీరు" రావడం వలనలాగ ప్రయాణీకులకు ఎంతో ఆశాభంగం కల్గుతుంది. పక్కా హోట్ల స్టేషనులో కనీసం ఆవేడి నీరు కూడా కుళాయల్లో రాలేదు. గుడివాడలో గాని ప్రయాణీకులు రక్షిక త్రిర లేదు. మండు వేసవి స్టేషనులో చల్లని మంచినీటిని సరఫరా చేయటం రైల్వే వారి కనీస కర్తవ్యం కాదా?

పి. వెంకటరావు, లక్ష్మీపేట, విజయవాడ.

అగ్ని ప్రమాదాల నివారణకు కొన్ని సూచనలు

(1) ప్రతి గృహిణి తమకు కావలసిన బోజన పదార్థములను ఉదయము 8 గంటలలోపలనే తయారు చేసికొనవలెను.

(2) పూరిపాకలవారు తాము వంటచేసి కొను సమయమునందు కిడు జాగ్రత్తగా అచ్చటనే ఉండి వంట పూర్తి యగు వరకు ప్రాచ్చటికిని వెళ్ళరాదు.

(3) చిన్న పిల్లలకు అగ్గి పెట్టెలను అందనీయరాదు.

(4) పొయ్యిలోని బూడిదను బాగుగా నీరుపోసి ఆర్పివేయ వలెను.

(5) పొగత్రాగువారు సిగరెట్లను, బీడీలను, అర్పి వేసి మరీ పారవేయవలెను.

(6) కిక్కిరిసివున్న పూరిపాకలపై నీరు ఉదయము, మధ్యాహ్నము, సాయంత్రము చల్లుట మంచిది.

(7) ప్రతిగ్రామమునందు వంటలకు అర్పుటకు ఉమ్మడిగా కొన్ని బక్కెట్టులను, ఇసుక కడవలను సర్వసిద్ధముగా ఉంచుకొనవలెను.

(8) ఆరుబయట పూజతోను, గడ్డితోను ఆరువులు వేసి నీళ్ళు కాయరాదు.

(9) బలవృష్టి : శాంతి, తమగ్రామములో అగ్ని ప్రమాదము జరిగినచో వెంటనే దగ్గరనున్న అగ్నిమాపకకేంద్రమునకు తెలియ జేయవలెను.

(10) గ్రామములలో యువజనులు అప్రమత్తులతో ఉండి పేది ప్రజానీకమునకు సహాయము చేయవలెను.

కూచూరి వెంకట సుబ్బారావు, కవుతరము, గుడివాడ తాలూకా (కృ. జి.)

బాంబే హైలో వ్యాపార ఉత్పత్తికి రంగం సిద్ధం

బొంబాయి, మే 19: బాంబే హైలో కనిపించే చమురు ఉత్పత్తి వ్యాపారంకోసం ఉపయోగించే కార్యక్రమం విధివిధానం ఖరారైనట్లు తెలిసింది.

ఈ ప్రాంతంలో నిర్మించిన 14 బావుల నుంచి ఏప్రిల్ 2 వ తేదీన ఇప్పటికే ఉత్పత్తి అవుతోంది. 1976 అంతం నుండి అరంభమవుతుంది, ఉత్పత్తి క్రమంగా పెంచిన కార్యక్రమంతో ఆయిల్ అండ్ నాచురల్ గాస్ కమిషన్ సంస్థ చూస్తున్నది.

(కొత్త ఆయిల్ సంస్థ సీం.—గాను వేరు చేసే పాత నిర్మాణాలు పోయాయి. ప్రస్తుత గాను మ తగల బిర్చేస్తారు. (కొత్తగా ఉత్పత్తిస్థానం నుంచి పైపుల ద్వారా కొంతమొత్తం ఎగుమతులు అక్కడ పోరేటు టాంకులో నిలవచేస్తారు. ఈ (కొత్తదాయిల్ ఖాళీ ఆర్థికపరిధిలో శుద్ధిచేస్తారు.

మొదటిదశలో అక్కడ ఉత్పత్తి రోజుకు 0.6 మిలియన్ క్యూబిక్ మీటర్ల వుంటుందని అంచనా.

పెట్టి చాకిరినుంచి విముక్తి పొందినవారికి ఆర్థికసహాయం

— స్టేట్‌బ్యాంకు సంసిద్ధత

("స్వకీయ విలేఖరి")

విశాఖపట్నం, మే 18. వెట్టిచాకిరి నుంచి విడుదల అయిన వారికి పునరావాసం కల్పించడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు సిద్ధంగా వున్నారని అటువంటివారు దగ్గరలో వున్న బ్యాంకు అధికారులను కలిస్తే, వారికి ఏ విధమయిన ఆర్థిక సహాయం అందించడానికి అవకాశం వుందో బ్యాంకు అధికారులు పరిశీలించగలరని, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా డెవలప్‌మెంటు మేనేజర్ శ్రీ ఎన్. బి. కే. శాస్త్రి (హైదరాబాదు) మొన్న విశాఖపట్నంలో పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ వెల్లడించారు. పాడి పశువులను, కోళ్ళు, గొర్రెల పెంపకం, కూరగాయల తోటల పెంపకంవంటి పునరావాస కార్యక్రమాలు వారు చేపట్టినట్లయితే అటువంటి పథకాలకి స్టేట్‌బ్యాంకు ఆర్థిక సహాయం చేయగలదని శ్రీ శాస్త్రి అన్నారు.

విశాఖజిల్లాలోని గిరిజన ప్రాంతాలలో కొందరిని వెట్టిచాకిరీనుంచి ఇటీవలే విడుదల చేసిన సమయాన్ని ఒక విలేఖరి ఆయన దృష్టికి తేగా, వారిని వివరాలు తెలుసుకోలేని స్టేట్ బ్యాంకువారిద్వారా సేకరించి అవసరం అయిన సహాయాన్ని వారికి అందించగలం అని శ్రీ శాస్త్రి వాగ్దానం చేశారు.

చిన్నతరహా పరిశ్రమలకి బ్యాంకు అప్పులు ఇచ్చే విధానంలో పరిశీలిత దృక్పథాన్ని అమలు పరచవచ్చునా అని ఆయన తెలియచేశారు. ఇదివరకు చిన్నతరహా పరిశ్రమలకి అప్పులు ఇచ్చే ముందు వారి స్థోమత, పాయింటులు, పట్టి చెల్లించే స్థోమత మాత్రమే పరిశీలించబడేది. ఇప్పటి నుంచి స్థోమతతోబటే పరిశ్రమ యొక్క పూర్తి వివరాలు సేకరించి, తత్ఫలితంగా లాభాలు చేసుకొనే అవకాశాలు ఎంత మేరకు వున్నాయో అనే వివరాలు కూడా బ్యాంకు వివరాలు పరిశీలించి తరువాత అప్పులు తీయడం జరుగుతుంది." ఆయన అన్నారు.

విశాఖపట్నానికి అనేక జిల్లా పరిశ్రమలు వస్తున్నాయి. ఇక్కడ అనుబంధ పరిశ్రమలు తగినన్ని అభివృద్ధి అవడంకుకు శ్రీ శాస్త్రి తనవంతుప్రయత్నం ప్రకటించారు. అనేక అవకాశాలు వున్న విశాఖపట్నంలో చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పడానికి గల క్షుణ్ణకారణాలు కనిపెట్టవలసివుందని కూడా ఆయన అన్నారు. విలేఖరుల గోష్ఠిలో శ్రీ శాస్త్రితోపాటు బ్యాంకు రీజియన్ మేనేజర్ శ్రీ ఆర్. గణేశ్, బ్యాంకు మేనేజర్ రాజమండ్రి బ్రాంచి మేనేజర్ శ్రీ జి. జి. సత్యాని, శ్రీ ఎస్. వి. శేషగిరిరావు పాల్గొన్నారు.

జానపద కళలు-రచనలకు పిలుపు

హైదరాబాదు, మే 19 : 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం, మధ్యలిక అంశాలు దాని ద్వారా లభించిన ఫలితాలను, ప్రయోజనాలను రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ముఖ్యంగా పాత జనులు, గిరిజనులు, మొదలైన వారికి ప్రబోధించడానికి అధిక సంఖ్యాకులలో ప్రచారం చేయడానికి రాష్ట్ర సమాచార, పౌర సంబంధ శాఖ సంగీత నాటక పథకాన్ని రూపొందించింది. ఇందుకొరకు వినోద ప్రచార సాధనం వినియోగించు కోవాలి తల పెట్టింది. గ్రామీణ ప్రజలకు ఆసక్తి కలిగించి హృదయాన్ని హత్తుకొనే బుర్రకథ, హరికథ, తోలు బొమ్మలాట, జముకుల కథ, సుద్దులు, కీర్తనలు, వీధిభాగవతము, నాటకాలు మొదలైన సాంప్రదాయక కళా సాధనాలను ఉపయోగించుకోవడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది.

ఈ పథకం క్రింద, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం వల్ల కలిగే ప్రయోజనాలు పూర్వ రంగంగా ఉంటూ, 20 సూత్రాల ఆర్థిక కార్య క్రమాన్ని ప్రజలలోనికి తీసుకెళ్ళే జానపద కళా సాధనాలకు చెందిన రచనలను ఆహ్వానిస్తున్నారు. 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ముఖ్యాంశము ఉంటూనే వినోద కార్యక్రమం దెబ్బతినకుండా ఉండేందుకు ఈ విధంగా చేశారు. ఈ పథకాన్ని ఏ ప్రజల కొరకైతే ఉద్దేశించారో వారిని దృష్టిలో ఉంచుకొని రచనలు సమాజంగానే, సరళంగా ఉంటూ స్థానిక మండాలికాలను నానుడులను సాంప్రదాయ ఆచారాలను దృష్టిలో ఉంచుకొని కొన సాగించాలి. రచనలను అంతిమంగా ఎంపిక చేసిన వాటిని ప్రదర్శక బృందాలకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగిస్తారు. వారు గ్రామాలలో తిరిగి ప్రదర్శనలను నిర్వహిస్తారు.

ఆసక్తిగల రచయితలు తాము నివసించే జిల్లాలోని పౌర సంబంధ అధికారులను సంప్రదించి పూర్తి వివరాలను పొందవచ్చు. ప్రతి కళా సాధనలో ఉత్తమంగా నిర్ణయింపబడిన రచనలకు తగిన పారితోషికం ఇస్తారు. రచయితలు తమ రచనలను జిల్లా పౌర సంబంధ శాఖాధికారులకు పంపాలి. జిల్లా శాఖాధికారులకు రచనలు అంతవలసిన ఆఖరు తేది 1976 జూన్ 25.

కాళేశ్వర క్షేత్ర జీర్ణోద్ధరణకు భక్తుల విరాళాలు

హైదరాబాదు, మే 19: శ్రీ కాళేశ్వర క్షేత్ర జీర్ణోద్ధరణ నిధికిగాను 'ఆంధ్రపత్రిక కార్యాలయానికి ఖాళ అందిన నారి కొన్ని విరాళాల వివరం క్రింద ప్రచురిస్తున్నాం:—

ప్రారంభ నిల్వ రూ.	1,10,990—78
శ్రీ గాదె సత్యనారాయణ మంచెరియల్ కొండదాసుల అంజెమ్మ, కొరకూ.	11—00
శ్రీ గాదె రామమూర్తి, మంచెరియల్	11—00
శ్రీ డి. హెచ్. జోషిరాజ కమల్, (ట్రాన్స్‌పోర్ట్ పబ్లిసి) హైదరాబాదు.	1116—00
శ్రీ రఘువీర నారాయణ హైదరాబాదు.	11—00
మొత్తము	1,12,139—78.

విజయవాడలో

ప్రారంభ నిల్వ రూ.	5,112,68
శ్రీ కాళంగి సుబ్బారావు, విజయవాడ.	11—00
శ్రీ కాళంగి రామకృష్ణ చంద్రశేఖర్, విజయవాడ	11—00
మరుతి సిల్క్ హౌస్ పాలకొల్లు.	15—00
మొత్తము.	5,149—68

భారత్‌పై థాయ్‌లాండ్ విజయం

బెంగుళూరు, మే 19 : థాయ్‌లాండ్, భారత మహిళల జట్లమధ్య నిన్నజరిగిన ఫుట్‌బాల్ రెండవ టెస్ట్‌మ్యాచులో థాయ్‌లాండు జట్టు 3—1 గోల్‌లలో విజయం సాధించింది. విరామ సమయంలో థాయ్‌లాండు 2—0 గోల్‌ల ఆధిక్యతతోవుంది.

ఇగడు జటుకు

గ్రెగ్ నాయకత్వం

లండన్, మే 19 : ఇక్కడ వర్షాలున్నప్పటికీ వెస్టిండీస్ జట్టులో ఇంగ్లండ్‌జట్టు ఆడబోయే 5 క్రికెట్ టెస్ట్ పోటీలకు టాన్ గ్రేగ్‌ను తిరిగి నాయకుడుగా ఎం. సి. సి. ప్రకటించింది. మొదటిటెస్ట్‌మ్యాచ్ బ్రెంట్‌బ్రిడ్జిలో జూన్ 3 న జరుగుతుంది.

చిత్రవిచిత్రం

జయచిత్రమెరిసేకళ్లు

ఈ చాయాచిత్రంలో కనిపించే జయచిత్ర ఆనందభరితమైన సంఘటనను గూర్చి వుత్సాహం వెల్లడిస్తున్నట్టు పాటక ప్రేక్షకులు పసిగట్టగలరు.

"తెలుగు ప్రేక్షకుల ఆశీర్వాదబలం వుండాలేగాని, నేను తప్పక మీ అభిమాన నటిని కాగలను", అని జయచిత్ర నమ్మకంతోనట్టుయీ ఫోటో తెలుపుతూంది.

"సొగ్గాడు, యవ్వనం కాటేసింది" చిత్రాల్లో వైవిధ్యం వున్న పాత్రలను అద్వితీయంగా పోషించిన నిజాన్ని ప్రేక్షకులు అంగీకరించారు. జయచిత్ర గొప్పగా నటించిన మరో చిత్రం త్వరలో రాబోతూంది.

"పొరుగింటి పుల్లకూర"

అచిత్రంపేరు "పొరుగింటి పుల్లకూర" జయచిత్ర కథానాయికగా నవరసభరితంగా నటించిన నిజాన్ని విమర్శకులు, ప్రజలు వప్పుకుంటారు.

మధ్య తరగతి కుటుంబంలో పుట్టి, ధనవంతుడికి ఇల్లాలై, భర్తను తన దారిని తిప్పుకునే ప్రయత్నంలో పేదరిక జీవితాన్ని కోని తెచ్చుకున్న మహిళగా జయచిత్ర అద్భుతంగా నటించింది.

విక్టరీ మధుసూధనరావు దర్శకత్వంలో సర్వజన రంజకంగా తయారైన "పొరుగింటి పుల్లకూర" చిత్రాన్ని అట్టూరి పానుమంతరావు నిర్మించారు. అన్నపూర్ణ విడుదల.

—శ్రీనివాస్.

"మనం చూసిన సినిమా బావుందని నాన్నతో చెప్పాలి— లేపోతే డబ్బులు దండగ పెట్టారని కోప్పడతాడు!"

మోడూరి సమస్యలు

గడేపల్లి విద్యార్థి కల

(10 రు బహుమతి పొందిన లేఖ)

మా గ్రామంలో హైస్కూలు భవనం నగరంలో ఆగిపోయి విద్యార్థులు చాలామంది పిల్లలకి ఎండ వానలకి గురి అవుతున్నారు.

భవనంలో చదవాలని కలలుకన్న ఒక పేదవిద్యార్థి: టి. ఎస్. ఎల్. ఎస్. మోహన్, గండేపల్లి, (కృష్ణా).

అవధ సమస్య

ప్రాథమికారోగ్య కేంద్రం నిర్మించి రెండు సంవత్సరాలైనా అందులో నివసించే సిబ్బంది కొరకు కనిపిస్తూ ఉంటుంది.

చుట్టూరా కష్టార్జితం అవధాలే పయాణమైనట్టు (మ. స.)

పూడిపల్లి కొంత

మా పంచాయితీ టేబిలా సంగతు.

ఎం. వి. రాఘవేంద్రరావు, ఎం. వి. రామకృష్ణ, సోదరులు, పూడిపల్లి, (బాంది ఆసీసు, ఆర్. చోడవరం తాలూకా, నిజ్ అఫీసు (తూ. గో.)

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, మే 19 : యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ ధరలు మే 20 న ఇటు వుంటాయి: అమ్మకపు ధ. 11.20 కొనుగోలు ధ. 10.80 కాపిటల్ యూనిట్ అమ్మకపు ధరలు యూనిట్ 1 కి రు. 109.30.

రసజ్ఞం

20-5-1976 గురువారం

శ్రీ నం 1898 వైశాఖ మాసం 30

మేషం:— ప్రయోజనం గం పరిచయాలు యేర్పడతాయి. బంధువులకు సహాయం చేస్తారు.

వృషభం:— వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలించగలవు.

మిథునం:— లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. అనవసరమైన వ్యయం చేస్తారు.

కర్కాటకం:— మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. విరోధులపట్ల జాగ్రత్త వహించండి.

సింహం:— సాటి వారితో మాట పట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో ప్రమేయం కలుగుతుంది.

కన్య:— మునుముందు లాభదాయకమైన వ్యవహారాల్లో లబ్ధిదృష్టిని సాధిస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి.

తుల:— సామాన్యమైన పనులకుకూడా యితరుల కృషి చేయవలసి వస్తుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృశ్చికం:— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

ధనుస్సు:— ప్రయోజనం గలసంభాషణంలు జరుపగలరు. సూతనవ్యవహారాలు లాభిస్తాయి.

మకరం:— వ్యాపారంలో సూతనవ్యవహారాలు అభివృద్ధి అవుతాయి. ప్రయాణాలు లాభకరంగా ఉంటాయి.

కుంభం:— సామాజిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆరోగ్యం బాగుండదు. ప్రయాణం కలుగుతుంది.

మీనం:— రావలసిన డబ్బు మరుయానికి అందుతుంది. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

-మహేష్]

కాళేశ్వరం

హిందుస్థాన్ షిప్‌యార్డ్ అభివృద్ధి

న్యూఢిల్లీ, మే 19: హిందుస్థాన్ షిప్‌యార్డ్ 1974—75లో 51.12 శాతం లాభాలు సాధించి నట్టు ఒక ప్రకటనద్వారా తెలుపబడ్డది.

కేంద్రం ఒడలు మరమ్మతు ద్వారా రు 2299.70 లక్షలు సంపాదించినట్టు రికార్డుల ద్వారా తెలుస్తున్నది.

ఈ నిర్మాణ కేంద్రం ఆ సంవత్సరంలో 24 76 లక్షలు లాభం సంపాదించింది.

షిప్‌యార్డ్‌ను రెండు దశలుగా అభివృద్ధి చెయ్యాలని నిదేశి నిపుణులు సూచించారు. మొదటి శక రు. 920 లక్షలు ఖర్చు అవుతుంది. రెండవదశ నిర్మాణానికి రు 700 లక్షలు అవుతుందని రాష్ట్రకుటనలో తెలియజేశారు.

ఇన్‌స్పెక్టర్ విక్రమ్

ఎల్ కేవీ - పిటాన్ టరీ

ఎవర్నువ్వు?
ఎవరో వల్లకాట్లో రామానాథన్!
తర్వాత—
బాల

నగర వార్తలు

గురజాడ సాహిత్యోత్సవం

పాతనగర రచయితల సంఘం వారు "అభ్యుదయ సాహిత్యవైతాళికుడు—గురజాడ సాహిత్యోత్సవం" శాతబండలోని భారత గుణవర్ధకసంస్థ కార్యాలయంలో మే 16 న జరిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ చింతపట్ల సుదర్శన్ షేక్స్పియర్, స్విన్బర్న్ జాన్సన్ లాంటి ప్రసిద్ధ రచయితలతో గురజాడను పోలుస్తూ గురజాడ వైశిష్ట్యాన్ని ఎత్తి చూపారు. 'కన్యాశుల్కం' లోని కొన్ని అంశాలను సాదాహరణంగా వివరించారు.

ప్రధాన వక్తగా పాల్గొన్న శ్రీ పారంకి దక్షిణామూర్తి సాహిత్య వ్యాసంగమే జీవిత ధ్యేయంగా పెట్టుకొన్న రచయిత మనకు గురజాడ తప్ప ఎవరూ లేరని అన్నారు. గురజాడ 'కన్యాశుల్కం' నాటక సాహిత్యంలో కెల్లా ఉత్తమమైనదని పేర్కొన్నారు.

'సాహిత్యానికి కొత్తరూపం ఇచ్చినవాడు గురజాడని', ఆయన రచించిన 'దేశభక్తి' గేయంలో ఇప్పుడు మనం కోరుకుంటున్న సామ్యవాద లక్షణా లన్ని వున్నవని శ్రీమతి జ్యోతిర్మయి అన్నారు. గురజాడ రచనలను సమీక్షిస్తూ శ్రీ ఎం. పి. సత్యనారాయణ ప్రసంగ వ్యాసాన్ని చదివారు. తొలుత శ్రీ ఎన్. వి. సత్యనారాయణ వక్తలను సభికులకు పరిచయం చేశారు.

కవి సమ్మేళనంలో కుమారి లక్ష్మీనరసమ్మ, శ్రీయుతులు ఏటుకూరి ప్రసాద్, ఎం. వి. కుమార్, శ్రీధర్, సేతుపతి, దత్తాత్రేయ, ఎస్. కె. మన్నార్, ఎస్. వి. సత్యనారాయణ పాల్గొన్నారు. సంస్థ కార్యదర్శి శ్రీ ఆర్. వి. రామారావు వందన సమర్పణ చేశారు.

డిఫెన్స్ అకౌంట్స్ రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 19 : దేశ రక్షణ శాఖ కార్యకలాపాలకు సంబంధించిన సిబ్బంది సాంస్కృతిక వికాస కార్యక్రమాల నిర్వహణలో చూపిస్తున్న శ్రద్ధాసక్తులు ప్రశంసనీయమనీ, వారు ఇతోధికమైన శ్రద్ధ చూపించాలనీ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు 17 సాయంత్రం తపింద్ర భారతిలో "డిఫెన్సు అకౌంట్స్ రిక్రియేషన్ క్లబ్బు" వార్షికోత్సవాలకు ప్రధాన అతిథిగా హాజరై చెప్పారు. ఆట పాటలు, వ్యాసరచన పోటీలలో నెగ్గిన క్లబ్బు సభ్యులకు ఆయన బహుమతులు పంచి పెట్టారు.

శ్రీమతి మైథిలీ సంతానం ప్రార్థనతో కార్యక్రమము ప్రారంభమైనది. శ్రీ టి. ఆర్. వెడంగడి స్వాగతోపన్యాసం చేస్తూ సిబ్బంది యొక్క సాంస్కృతిక వ్యాసంగాలను గూర్చి ముచ్చటించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ డి. ఆర్. వి. ఎస్. సి. హెచ్. శర్మ వార్షిక నివేదికను సమర్పించారు. సక్లబ్బు అధ్యక్షులు శ్రీ కె. శ్రీనివాస్, మంత్రికి క్లబ్బు కార్యకలాపాలను నివేదించారు.

శ్రీ ఎస్. వి. ఆర్. వి. ప్రసాద రావు రచించిన '1999' అనే నాటిక ప్రదర్శనలో శ్రీయుతులు ప్రసాద రావు, రామకృష్ణ, వి. కిషోర్, టి. భాస్వ వారాయణ, వి. శ్రీనివాస మూర్తి, పి. శ్రీరాములు, జి. వాగేశ్వరరావు, ఎస్. వి. విద్యా సాగర్, ఎ. పాండురంగారావు ప్రభృతులు పాల్గొన్నారు.

శ్రీమతి పద్మావతి కర్నాటక సంగీత కచేరీ చేశారు. శ్రీ వివేకానంద ధ్వన్యనుకరణ చేశారు. సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. రాము అభినందనలు తెలిపారు.

చేవరకొండలో ఉచితంగా హిందీ బోధన

చేవరకొండ, మే 19 : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో దక్షిణ భారత హిందీ ప్రచార్ సభవారు ఉచితంగా హిందీ బోధన తరగతులు నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

హిందీ పండితులు శ్రీ వనం వర్తకులు తరగతుల నిర్వహణ, కార్యక్రమాన్ని వర్ణించి చెప్తున్నారు. ఉత్సాహవంతులైన యువతీయువకులు అధికసంఖ్యలో తరగతులలో చేరుటకు మే నెల చివరివరకు అవకాశాలు కలవని ఆయన విజ్ఞప్తిచేశారు.

న్యూఢిల్లీ, మే 19 : భగవద్గీత ఉరుదు అనువాదాన్ని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ఆవిష్కరించారు.

శ్రీ హామిద్దీన్ అహ్మద్ అనే ఒక ఐ. పి. ఎస్. అధికారి ఈ అనువాదం చేశారు.

ఎండోమెంట్స్‌శాఖ జాయింట్ కమిషనర్ శ్రీ ఆనందరావు ముదిలియార్, సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ శ్రీరామమూర్తి శ్రీ గణపతి స్థపతితో కలిసి ఇటీవల కాళేశ్వర క్షేత్రాన్ని సందర్శించారు.

కోర్టుల నుండి భూసంస్కరణ చట్టాలకు రక్షణ: కేంద్ర ప్రభుత్వం ఆలోచన

న్యూఢిల్లీ, మే 19 : భూసంస్కరణ చట్టాలకు న్యాయస్థానాల నుండి రక్షణ కల్పించటానికి అవసరమైన శాసనసవరణ ప్రభుత్వ పరిశీలనలోవున్నటు వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. షి. పింటో రాజ్యసభలో వెల్లడించారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యింత వరకూ తీసుకున్న వివిధ చర్యల ఫలితంగా భూసంస్కరణల అమలు ఇటీవలి మాసాలలో సజావుగా ముందుకు సాగుతున్నదని ఆయన అన్నారు.

మిగులుభూమిగా ప్రకటించబడిన 16.6 లక్షల ఎకరాల భూమిలో 4.23 లక్షల ఎకరాల భూమిలేని పేదలకు పంచి పెట్టబడిందనీ, 10:1 లక్షల ఎకరాలకు పైగా స్వాధీనం చేసుకోబడిందనీ ఆయన చెప్పారు.

గతిష్ఠ పరిమితి చర్యలను సత్వరం అమలు చేయటంలో అవరోధంగా పరిణమించిన కార్య విధానాన్ని మరింతగా చేయాలని మార్చిలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయించిందని ఆయన అన్నారు.

మిగులు భూమిని ప్రకటించని, లేక తప్పు ప్రకటనలు చేసిన వారిపై మరింత తీవ్రమైన శిక్షా చర్యలు తీసుకోవాలని కూడ సూచించబడినట్లు ఆయన చెప్పారు.

నవంబరులో అఖిల భారత హిందుస్థానీ సంగీతోత్సవం

హైదరాబాదు, మే 19: అఖిలభారత స్థాయిలో హిందుస్థానీ సంగీత ఉత్సవం ఏర్పాటు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ సూచనను కేంద్ర సంగీత నాటక అకాడెమీ ఆమోదించింది. ఈ ఉత్సవం నవంబరులో ఏర్పాటు చేస్తారు.

తిరువాంధ్రలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు అకాడెమీ సహాయ కార్యదర్శి శ్రీ బి. కృష్ణమాచారి వెల్లడించారు.

ఇందులో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సెలవులు కూడా మంజూరు చెయ్యాలని అకాడెమీ సూచించింది.

బంక బిహారీదాస్ బహిష్కరణ

భువనేశ్వర్, మే 19: ఒరిస్సా ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి పబ్బుడు, మాజీమంత్రి శ్రీ బంక బిహారీదాస్‌ను పార్టీనుండి ఆరునెలల పాటు తొలగిస్తూ రాష్ట్ర పార్టీ కార్యవర్గం తీర్మానించింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్నందుకు ఈ చర్య తీసుకోబడింది. బహిష్కరణ తీర్మానం కార్యవర్గంచే ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

1977 లో గీసేవానికి చెట్టు: మంత్రి పురుషోత్తమ రెడ్డి హామీ

భువనగిరి, మే 19: వచ్చే సంవత్సరం అనేక గ్రామాలలో గీసేవానికే తాటి, ఈత చెట్లు ఇవ్వటానికి సంకల్పించినట్లుగా అనాజిపురం గ్రామంలో అబ్కారీ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి అన్నారు.

ప్రతి జిల్లాలో రెండేసి గ్రామాలు ఎన్నిక చేసి గీతాపారిశ్రామికునికి తాటి, ఈత చెట్లు ఇచ్చిన ప్రయోగం సత్ఫలితాలు సాధించిన దృష్ట్యా కంట్రాక్టర్లిచ్చిన తగ్గించి అనేక గీత పారిశ్రామికులకు చెట్లు ఇవ్వడానికి ప్రభుత్వం సంకల్పించినట్లుగా వల్లగొండ జిల్లా భువనగిరి తాలూకా అనాజిపురం గ్రామంలో పట్టువు సంతకు ప్రారంభోత్సవం చేస్తూ తెలిపారు.

వ్యవసాయమంత్రి పాటు అనుబంధ పరిశ్రమల స్థాపనపై దృష్టి మరల్చాలని భువనగిరి మండి చిట్యాల ప్రకటనల వెనుక బడిన గ్రామాలలో అధిక సంఖ్యలో పరిశ్రమలు స్థాపించటకు సమాలోచనలు జరుగుచున్నవి. వెనుకబడినతనాన్ని రూపుమాపటకు ప్రామాణిక గిలవారు పరిశ్రమల స్థాపనకై ముందుకు రావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

కేంద్ర సహకార బాంకు భువనగిరి శాఖాధ్యక్షులు శ్రీ తుమ్మల లక్ష్మారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

బాంకు డైరెక్టరు శ్రీ జి. పిచ్చిరెడ్డి ప్రసంగించారు. గ్రామ పెద్దల తరపున శ్రీ అనంతరెడ్డి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. సూర్యాపేట కమిటీ అధ్యక్షులు శ్రీ ఆర్. లక్ష్మీకాంతారెడ్డి, శ్రీ యం. లక్ష్మీనారాయణ ప్రభృతులు హాజరైనారు.

వ్యవసాయానికి శతకోటి డాలర్ల అంతర్జాతీయ నిధి

నైరోబీ, మే 19: వ్యవసాయాభివృద్ధికి శతకోటి డాలర్లతో ఒక అంతర్జాతీయ నిధిని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రపంచ ఆహార మండలి కార్యనిర్వాహక అధికారి శ్రీ సర్తాజ్ అజీజ్ నైరోబీ సమావేశంలో ప్రకటించారు.

ఈనిధికి అమెరికా 60 కోట్ల డాలర్లు, పశ్చిమాన దేశాలు 40 కోట్ల డాలర్లు విరాళంగా ఇస్తామని హామీ యిచ్చాయి. ఇరాన్, సౌదీ అరేబియాలు మరో 10 కోట్ల డాలర్లు సమకూరుస్తాయని ఆయన వివరించారు.

ఈ ఏడాది చివరలో ఈ సంబంధమైన ఒప్పందంపై అన్ని దేశాల సంతకాలు చేస్తాయని ఆయన చెప్పారు. నిధి సమకూరగానే ఆహార సంబంధమైన కార్యక్రమాలు మొదలవుతాయి.

పశ్చిమాన దేశాలు గత సంవత్సరం అమెరికా, కెనడా దేశాల నుంచి 50 మిలియన్ టన్నుల ఆహారధాన్యాలను దిగుమతి చేసుకున్నాయి. ఆ దేశాలలో ఉత్పత్తి కుంటుపడినట్లయితే ప్రపంచం మొత్తం మీద కరువు కాటకాలు విజృంభించే అవకాశం వుంది—అని ఆయన హెచ్చరిస్తూ ఇప్పుడు ఏర్పాటు కానున్న అంతర్జాతీయ నిధి ఈ ప్రమాదాన్నుంచి కొంతవరకు కాపాడుతుందని అన్నారు.

చైనా విప్లవ నాయకుల ఉరితీత

పెకింగ్, మే 19 : చైనా రాజధానిలో ఎప్రిల్ 5వ తేదీన జరిగిన కాల్పులను ఖండించుకుని, ఇద్దరు వ్యక్తులను ఉరి తీశారు.

ఈ ఉద్యమంలో పాల్గొన్న మరికొందరు వ్యక్తులకు ఒక్కొక్కరికి 30 ఏళ్ల చొప్పున శిక్ష వేశారు.

న్యూఢిల్లీ, మే 19 : రాష్ట్రపతి ప్రొఫెసరు సుఖమయ్ చక్రవర్తిని 1976 జూన్ 7 నుండి మరో ఐదేళ్లపాటు ప్రణాళికా సంఘ సభ్యునిగా నియమించారు.

ప్రొఫెసరు చక్రవర్తి ప్రస్తుత పదవీ కాలం జూన్ 6వ తేదీన పూర్తవుతుంది.

శరత్ చంద్రుని సంస్కరణ సభ

హైదరాబాదు, మే 19 : సర్వభాషాభారతి రాష్ట్ర కేంద్ర గ్రంథాలయములు సంయుక్త ఆధ్వర్యంలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీ ఆవరణలో గంజి, ఆవరణలో విఖ్యాత రచయిత శ్రీ శరత్ చంద్ర చటర్జీ శతజయంత్యుత్సవాలను పురస్కరించుకుని సంస్మరణ సభ నిర్వహించారు.

సభకు శ్రీమతి లక్ష్మీకరుణ అధ్యక్షత వహించగా శ్రీ అక్కిరాజు రమాపతి రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. సభికులకు గ్రంథాలయాధికారి శ్రీ లక్ష్మణరావు స్వాగతం పలికారు.

శ్రీ పోగిరాల సూర్య నారాయణ వందన సమర్పణతో సమావేశం ముగిసింది. సభా ప్రారంభంలో "తెలుగు తల్లి" పటచిత్రం ప్రదర్శింప బడింది.

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, మే 19: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మే 25వ తేదీ విమానంలో ఢిల్లీ వెడతారు. 30 రాత్రికి తిరిగి రాజధానికి వస్తారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

మగాడు	సంగం, ప్రభాత్ రీల్
	పారడైజ్, శోభన
పెద్దకొడుకు	సుదర్శన్ 35, అంజలి
నాపేరే భగవాన్	కమల్, సంగీత
దొంగలు దొంగలు	శాంతి, రాజేశ్వరి
ఆరాధన	మదర్స్ 70, అలంకార్
ప్రేమబంధం	శ్రీనివాస, సెలెక్ట్
ఇద్దరూ ఇద్దరే	విజయలక్ష్మి
మనుషులంతా ఒక్కటే	బసంత్
బాలభారతము	చిత్రాంజలి
అంతులేని కథ	దీపక్
పాడి పంటలు	అప్సర, సోగన్
స్వర్గం నరకం	శారద
ముత్యాల ముగ్గు	జగత్
మల్లీశ్వరి	మీరా
సాగ్గాడు	కాంతి, అమర్

హిందీ:

జోర్	లత, శాన్, సుధ, అజంతా
కభీ కభీ	శ్రీకాంతి, డ్రీంలాండ్
కాలీచరన్	నవ్‌రంగ్
అంధేరా	తాజ్ మహల్, శాంతి
బిదాయి	అల్కా, మనోహర్
సన్యాసి	నత్య
హమ్‌జోలి	మినర్వా
త్రిశూల్	ప్రకాష్
ధర్మాత్మ	రాహుల్ మహల్
షోలే	రామకృష్ణ 70
శంకర్ శంభు	అశోక్

ఉజాలా	పారస్
భాయ్ దోస్త్	దిల్‌షాద్, ప్రశాంత్
సచ్చా జూటా	ఆశా
సబ్‌సే బడా రూపయ్యా	జమ్రుద్
పత్థర్ ఔర్ పాయల్	కల్పన
తపస్య	రాయల్
గీత్‌గాత చల్	రామకృష్ణ 35
బేనామ్	నోబుల్

ఇంగ్లీషు

గోల్డ్ స్పాట్	వెంకటేశ
ది ఒడిస్సా ఫైల్	నటరాజ
హాటారి	ప్లాజా
007 ఎస్పయనేజ్ ఇన్ టాంజీర్స్	టివోలి
ది టవరింగ్ ఇన్ ఫెర్నో	స్కైలైన్
డైమండ్ లీస్	లైట్‌హౌస్
బెంగాలి :	
కోర్స్	లిబర్టీ

ఉదయంసినిమాలు

తెలుగు :

రాజమకుటం	మీరా
నా పేరే భగవాన్	సుదర్శన్—35
సిరినందలు	సుదర్శన్—70
నిండుసంసారం	కల్పన
మాయాబజార్	కమల్, విజయలక్ష్మి
కంచుకోట	శాంతి
అభిమానం	బాలాజి
అంతా మనమంచికే	రాహుల్‌మహల్
కాంభోజరాజు కథ	నోబుల్
నాది ఆడజన్మే	రాజేశ్వర్
గులేబకావలిఫిధ	అప్సరా
మనుషులు మారాలి	పాగర్
మంచి మనిషి	దీపక్
అగ్గి బరాలా	వెంకటేశ
గుండమ్మకథ	సుధా
చెంచులక్ష్మి	అంజలి

హిందీ :

దిల్‌తేరా దివానా	జమ్రుద్
మస్తానా	నవ్‌రంగ్
మమతా	అశోక్
ఎంబర్ ఇండియా	స్కైలైన్
దోచోర్	బసంత్
నజరానా	శ్రీనివాస—35
యుకీన్	అల్కా
దిల్ ఏక్ మందిర్	ప్రశాంత్
హరహర మహాదేవ్	దిల్‌షాద్
విక్టోరియా 203	శ్రీకాంతి
పేడే హమ్‌దస్	పటరాజ
అమన్	అజంతా
మైచుస్ రహూంగి	లాజమహల్
గాయ్ ఔర్ గోరి	పాలస్
ఇంగ్లీషు	
స్టంట్ మాన్	
గోలియత్ అండ్ ది డ్రాగన్	

1977 లో గీసేవానికి చెట్టు: మంత్రి పురుషోత్తమ రెడ్డి హామీ

వాహక శకటాలకు లైసెన్సులు

హైదరాబాదు, మే 19 : సరుకులను సేకరించడం, పంపిణీ చేయడం వ్యాపారం సాగించేవారంతా ఆర్. టి. ఎ. నుంచి లైసెన్సు పొందాలని ఉండుకుగాను రు. 100 లకు చలానా కట్టాలని, సెక్యూరిటి డిపాజిట్ రు. 2 వేలు చెల్లించుకోవాలని రవాణా డ్యూటీ కమిషనరు ప్రకటించారు. ఈ నెలాఖరులోగా వారు దరఖాస్తు చేయాలి. మోటారు వాహనాల చట్టం 314 (ఎ) నిబంధన ప్రకారం ఇట్టి లైసెన్సు అవసరం. అలా పొందకుండా వ్యాపారం సాగించేవారు శిక్షార్హులు.

మచిలిపట్టణం, మే 19 : స్థానిక సిక్సయిజా సబ్ ఎస్పెక్టరు శ్రీ తమ్మన్నపల్లి వెంకటేశ్వరరావు ఇంటిలో దొంగలుపడి రు. 18 వేల విలువచేసే బంగారం, వెండి నగలు కొంత నగదు ఎత్తుకుపోయినట్టు తెలుస్తున్నది.

కర్నూలుజిల్లా చాపురంలో రు. 13 లక్షల ఖర్చుతో వంతెన

ఇరాక్ నుండి ముప్పై ల. ట. ముడిచమురు

న్యూఢిల్లీ, మే 19 : భారత 1976 రిఫైనరీ నూనెశుద్ధి కర్మాగారానికి గాను ఇరాక్ నుండి ముప్పై లక్షల టన్నుల ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది.

ఈ మేరకు ఇటీవల ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐ. ఓ. సి.), ఇరాక్ జాతీయ నూనెకంపెనీ మధ్య ఒక ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

ఇందులో 21 లక్షల టన్నులను భారత్ శేష నెల నుండి డిశంబరు ఆఖరులోగా రవాణా చేసుకుంటుంది. మిగిలిన నూనెను వచ్చే ఏడాది ప్రారంభంలో తెప్పించుకుంటుంది.

హల్దియా నూనెశుద్ధి కర్మాగారానికి దిగుమతి చేయబడిన ముడిచమురును, ముఖ్యంగా ఇరాక్ ముడిచమురు శుద్ధి చేయడానికి వీలుగా రూపకల్పన చేశారు. ఈ కర్మాగారంలోని లూబ్ విభాగాన్ని త్వరలో పనిచేయించనున్నారు. అది బ్రహ్మ ముదిసరుకును మరింతగా ఉపయోగించుకోగలదు.

[స్వకీయవిలేఖిని]

ఆదోని, మే 19: కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గపరిధిలోని చాపురం గ్రామమున వద్ద ప్రమాదకరంగా వున్న వంతెన స్థానంలో రు.13 లక్షల ఖర్చుతో కూడిన వంతెన నిర్మించుటకు నిర్ణయమైంది.

ఆదోని పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు వంతెన నిర్మాణము కాంట్రాక్టరుకు అప్పగించారు.

ఈ బ్రిడ్జి వలన ఆదోని, పిరిగుప్ప, కర్నూలుకు మధ్య వాణిజ్య సౌకర్యములు మరింత మెరుగు పడతాయి.

ఎమ్మిగనూరు సమితి ప్రగతి

ఆదోని డిప్టి కలెక్టరు, స్పెషల్ ఆఫీసరు అధ్యక్షతన ఇటీవల యమ్మిగనూరు యండలు గ్రామ సర్పంచ్‌ల సమావేశం జరిగింది. ఎమ్మిగనూరు సమితిలో అంతవరకు జరిగిన ప్రగతి కార్య క్రమాలను సమీక్షించారు. సమితిలో గావించిన వివిధ పథకములను, గురించి ఎమ్మిగనూరు బి. డి. వో. శ్రీ కే. యం. బి. సిద్దిక్ వివరించారు.

ఆర్థికాభివృద్ధి పథకములకు గాను రు. 2, 45, 995 మంజూరు అయినది. 137 దిన్న రైతులు పాడి పశువులు కొనుటకు, గొర్రెల పెంపకము, బావుల త్రవ్వకమునకు, ఆయిల్, మోటారులు, పంపు సెట్లు కొనుటకు, స్ప్రేయర్లు కొనుటకు 25 నుండి 33 1/3 శాతము సబ్సిడీ క్రింద బుణం మంజూరు చేయబడింది.

చిన్నరకపు నీటి పారుదల ఏర్పాటు నిమిత్తము రు. 18, 500 మంజూరు గావింపబడింది. ఇంతవరకు రు. 9998 ఖర్చు చేసి 6 చిన్ననీటి ఎనరుల సౌకర్యం కల్పించబడింది.

లాక్ పోకల నుకర్యాలకుగానురు1,15,500 19 రుణాధారులు పురమ్మతుకు గాను మంజూరు అయినది. ఇంతవరకు రు. 36,460 ఖర్చు జరిగింది.

నిమ్న జాతులకు గాను హరిజన వీధులలో రుణాధార్లు నేయుటకు, హరిజనులకు గాను ప్రత్యేకంగా 6 మంచినీటి బావులను మరమ్మతులకు హరిజనులకు ఒక క్రొత్త మంచినీటి బావి నిర్మాణమును, హరిజన బాలురకు ఒక ప్రాథమిక పాఠశాల నిర్మాణమునకు రు. 64, 292 మంజూరు అయినది., పనులు కూడా చేపట్టడం జరిగింది. నిమ్న జాతి వారికి కేటాయించిన 15 శాతం సాధారణ నిధుల క్రింద పై పథకములు గ్రహింపబడినాయి.

విముక్త జాతి వారికి కేటాయించిన 3 శాతం జనరల్ నిధి క్రింద రెండు రహదారులు, ఒకబావి, ఒక స్కూలు భోజనశాల, సూతన స్కూలు నిర్మాణమునకు గాను రు. 20, 500 మంజూరు అయినవి.

ఎమ్మిగనూరు సమితిలోని 28 గ్రామ పంచాయతీలలో సూటికి నూరు పాళ్ళు పన్నుల వసూలు చేయబడినది.

ఆదోని ఆర్. డి. ఒ. శ్రీ యల్. దాగయ్య ప్రధానమంత్రి 20 సూత్రాల పథకములను గురించి వివరిస్తూ, వాటిని అమలుపరుచుటకు గాను ప్రభుత్వము తీసుకొన్న చర్యలను వివరించారు.

ఎమ్మిగనూరు బి. డి. ఓ. శ్రీ కే. యం. సిద్దిక్ వందన సమర్పణ చేశారు.

సందర్శన

కర్నూలు న్యాయశాఖ మాత్యులు శ్రీ ఆనంద్ కిషోర్, ఎంప్లాయీస్ స్టేట్ శ్రీరావులపాటి అలి ఆదూరు లాలూకాలోని పల్లెర్లపాడు ప్రముఖ పుణ్యక్షేత్రం, మిషనరీ పల్లెలను సందర్శించారు. గ్రామస్థులు స్వాగతం చెప్పు చోట్ల పల్లెటాకులు, పుష్పగుచ్ఛాలు, పండ్లు బహుకరించి ఘనంగా సత్కరించారు. అనంతరం యం. యల్. ఎ. సి. శ్రీ రాజశేఖర్‌రెడ్డి, ఎలూరు బి. డి. ఓ. శ్రీ కే. వి. రత్నం, ఆదోని డిప్టీ కలెక్టరు శ్రీ గరుడేశ్వరప్ప మంత్రులకు వివరించారు.

నానూర్, మే 19: ఆదివాసులకు పంకా కూడా దోచుకోడానికి వర్తకులు వ్యాపారులు (వయస్సొచ్చిన వారిని కూడా) కిష్టపడ్డ నిర్బంధంలో పట్టిస్తానని నమ్మబల్కి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు హెచ్చరించారు.

బస్సులో ప్రసవం

నెల్లూరు, మే 19: ద్రణాచలం నుండి కర్నూలు వెళ్తున్న ఆర్. టి. సి. బస్సులో శ్రీమతి కాపు సుబ్బమ్మ అనే స్త్రీ ఆడ శిశువును ప్రసవించింది.

శ్రీమతి సుబ్బమ్మ స్వంతవూరు మొలమీది వెంకటగిరి. సోదరునితో పుట్టింటికి వెళ్తున్నది. నిండు గర్భిణిగా వున్న ఆమెకు బస్సు కుదుపులతో కొన్నుల: ఆరంభ మయ్యాయి. అక్కడికక్కడే ఆమె ప్రసవించింది. బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరు స్త్రీలు ఆమెకు ఉపచర్యలు చేశారు.

ఆమె కాన్పు పూర్తి అయ్యేవరకు బస్సు అక్కడే నిలిపి వుంచారు. తర్వాత, తల్లీ బిడ్డలను తీసుకుని బస్సు బయలు దేరింది.

ఒంగోలులో నకిలీ విదేశీ మద్యం ఉత్పత్తి కేంద్రంపై దాడి

ఒంగోలు, మే 19 : ఎక్సయిజు శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ జి. తిమ్మయ్య సెట్టి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. పి. ఆర్. పిల్లై, ఒంగోలు పట్టణంలో నకిలీ విదేశీ మద్యాలను తయారుచేసే కేంద్రంపై తమ సిబ్బందితో దాడి చేశారు. 30 లీటర్ల సారాయిని, 190 నిబ్బల బ్రాందీని, ఆరు నిబ్బల విస్కీని, 48 నిబ్బల రమ్‌ను, లేబిల్స్‌ను సీలువేసే యంత్రాన్ని వారు వశపరచుకొన్నారు. పి. సంజీవరావు అనే వ్యక్తిని అరెస్టు చేసి అడిషినల్ కస్టడీకి పంపారు. స్వాధీనం చేసుకున్న వస్తువుల విలువ 15 వేల రూపాయలు ఉంటుంది. దర్యాప్తు కొనసాగుతోంది. (స్వ వి)

విద్యున్మండలికి సిబ్బంది విజ్ఞప్తి

హైదరాబాదు, మే 19 : ఆంధ్రప్రదేశ్ విద్యున్మండలికి చెందిన తెలంగాణా ఎన్. జి. వో.ఇ కేంద్ర సంఘం 1975 — 76 సంవత్సరానికి వెంటనే ఎక్స్—గ్రేషియా చెల్లించవలసిందిగా మండలిని కోరింది. మండలి చెయిర్మన్ శ్రీ ఎస్. తాతారావును సంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. జేమ్సు, కార్యదర్శి శ్రీ అశోక్‌సింగ్ నిన్న కలుసుకున్నారు. స్కూళ్ళు, కళాశాలలు తెరుస్తున్నందున అనేక ఖర్చులు ఎదురవుతాయని, కనుక వెంటనే ఎక్స్ గ్రేషియా చెల్లిస్తే కొంత సహాయంగా వుంటుందని సూచించారు. ముఖ్యమంత్రితోను విద్యుచ్ఛక్తి మంత్రితోను చర్చించి అవసరమయిన సహాయం చేస్తామని, శ్రీ తాతారావు హామీ నిచ్చినట్లు శ్రీ సింగ్ తెలిపారు.

ఇస్మాయిల్ పేట యువజన కాంగ్రెస్ సంఘం

మెదక్, మే 19 : ఇస్మాయిల్ పేటలో యువజన కాంగ్రెస్ ఆవిర్భవించింది. ఈ దిగువ వారు కార్యవర్గానికి ఎన్నికైనారు.

అధ్యక్షుడు : శ్రీ జి. సుందరి, ఉపాధ్యక్షుడు, శ్రీ పి. రామచంద్రా రెడ్డి, కార్యదర్శి శ్రీ టి. విష్ణు రెడ్డి, సహాయ కార్యదర్శి : శ్రీ డి. లక్ష్మీ నారాయణ గౌడ్, కోశాధికారి: శ్రీ పి. గోపాల్, సభ్యులు : శ్రీయుతులు పి. వెంకట్‌గుప్త, జి. సత్యనారాయణ, జి. లక్ష్మీనారాయణ గౌడ్, గూడుపుండరి, బాపు సత్యం, ఎస్. రాములు, ఆఫారి జనార్దన్.

రైతుల శ్రేయస్సు రక్షణ: రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, మే 19 : ధాన్యాన్ని విక్రయించే సందర్భంగా రైతులు అనుక్షణం పరిస్థితిలోనూ దెబ్బ తినకుండా చూడవలసిందిగా కేంద్రం రాష్ట్రాలను ఆదేశించిందని, ప్రభుత్వం గిడ్డంగులను సేకరణ ధర, నష్టపరిహారపరిధిగా కలిగించే వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. పింటో రాజ్యసభలో వెల్లడించారు.

1975—76 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు జొన్న, బియ్యం విషయంలో రాబోయే తరుణానికి కూడా వర్తించాలనీ ఆయన చెప్పారు. ఇటీవలి వారాల్లో గోధుమ, నువ్వు దినుసుల ధరలు చాల రాష్ట్రాలలో తగ్గాయనీ, వారిని సరిగా చూడని సందర్భాలను గురించి దర్యాప్తు చేయడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడం అవసరమని వారు స్పష్టీకరించారు. పి. సంజీవరావు అనే వ్యక్తిని అరెస్టు చేసి అడిషినల్ కస్టడీకి పంపారు. స్వాధీనం చేసుకున్న వస్తువుల విలువ 15 వేల రూపాయలు ఉంటుంది. దర్యాప్తు కొనసాగుతోంది. (స్వ వి)

కాన్స్ ఉత్సవంలో 'నిశాంత్'కు ప్రశంస

కాన్స్, మే 19 : ఇరవై నిర్వహించబడుతున్న చలన చిత్రోత్సవంలో భారతదేశం తరపున అధికార రీత్యా ఎంపిక చేయబడిన 'నిషాంత్' చిత్రానికి విమర్శనాత్మకమయిన ప్రశంసలు లభించాయి.

ఆడిటోరియంలో చిత్రం ప్రదర్శించడం ముగియగానే ప్రేక్షకులు దీర్ఘ హర్షధ్వానాలు గావించారు. చిత్రం ఇచ్చిన సందేశాన్ని, నటీనటులు ప్రతిభను కొనియాడారు. ముఖ్యంగా విషాదాత్మకమయిన పాత్రను పోషించిన కథానాయకుడు అజ్మి నటనా నైపుణిని మెచ్చుకున్నారు.

ఎక్కువగా రాజకీయ చిత్రాలు భారత్‌లో నిర్మిస్తూ వుంటారా? అని విలేకరులు ప్రశ్నించగా ఇటువంటి సమస్యలను పట్టించుకునే నిర్మాతలు లేరని శ్యాంబెనెగల్ చెప్పారు. క్రమంగా వారిసంఖ్య పెరుగగలదన్న ఆశను వెలిబుచ్చారు. భారతీయ చిత్ర నిర్మాతల పరిస్థితి బయోపోలో నిర్మాతల పరిస్థితికి భిన్నంగా వుందన్నారు.

హైదరాబాద్, మే 19: శ్రీ టి. ఎ. జానకిరాంకు జాయింటు స్టాప్ కౌన్సిలులో ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల పక్షాన ప్రతి నిత్యం ఇవ్వాలని కర్నూలు జిల్లా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. పావయ్య ఉపకార్యదర్శి శ్రీ ఎస్. టి. బషీర్ అహ్మద్ ప్రభుత్వానికి ఒక విన్నపం పంపారు.

గాంధేయ సంస్థలు పనిచేస

సెంట్రల్ డెల్టాలో మత్స్య పారిశ్రామికుల అభివృద్ధి

రాజోలు, మే 19 : సెంట్రల్ డెల్టాలోని మత్స్య పారిశ్రామికుల అభివృద్ధికిగాను రూ 3 కోట్ల 45 లక్షల వ్యయంతో ఒక ఇంటిగ్రేటెడ్ ప్రణాళిక రూపొందించబడుతున్నదనిమత్స్య శాఖ మంత్రి శ్రీదామోదరం మునుస్వామిరాజోలుతాలూకామత్స్య పారిశ్రామికుల మహాసభలో చెప్పుకొచ్చారు. ఈ ప్రణాళికకు బిటిడి ప్రభుత్వము, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు ధనసహాయము చేయనున్నట్లు యంత్రములతో నడిపే పడవలను ప్రవేశపెట్టి అభివృద్ధి పరచుట, సముద్ర తీర ప్రాంతములలో రోడ్లను నిర్మించి రవాణా సౌకర్యము పెంపొందించుట పారిశ్రామికులకు మంచి నీటి సౌకర్యము సమకూర్చుట మొదలగు అనేక ఉపయోగకరమైన పథకములు ఈ ప్రణాళిక ద్వారా సమకూర్చుగలవని మంత్రి వివరించారు. మత్స్య కారులు తమ నిరక్షరాస్యతను తొలగించుకొని విద్యావంతులగుట వారి ప్రధాన కర్తవ్యమన్నారు. రాజోలు తాలూకా మత్స్య పారిశ్రామికులు కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీని మంత్రి లాంచనంగా ప్రారంభోత్సవం జరిపారు.

ఈ మహాసభకు తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్ కార్యదర్శి శ్రీ బోళ్ల సత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ గాడి సూర్యనారాయణ అతిథులకు స్వాగతమిచ్చారు. శ్రీరాపాక ఆదినారాయణ ప్రార్థన చేయగా, శ్రీ కొల్లు వెంకన్న అనేక గ్రామీణ అగ్నికుల క్షత్రియ సంఘములు మరియు పత్రములను సమర్పించారు. శ్రీ గుబ్బల మాధవమూర్తి పద్యరత్నములను సమర్పించారు. శ్రీ గుబ్బల మాధవమూర్తి పద్యరత్నములను సమర్పించారు. శాసన సభ్యులు శ్రీయుతులు బిక్కిన గోపాలకృష్ణ, గెడ్డం మహాలక్ష్మి, మాజీ శాసనసభ్యులు శ్రీ నైనాల గణేశ్వరరావు, శ్రీయుతులు మందిన వేణుగోపాలం, రుద్రరాజు భీమరాజు ప్రసంగించారు.

శ్రీ పొన్నమండ రామచంద్రరావు, అంగిని వర్మ తమకులమ్మల దైన్యావస్థలను వివరించారు.

మంత్రి సకుటుంబముగా శ్రీ అంతర్వేది లక్ష్మీ నృసింహస్వామినిఅర్చించి అంతర్వేది గ్రామములోని పల్లి పాలెంలోని రాజోలు పంచాయితీ సమితి రూ 18 వేల వ్యయముతో కేవలం అగ్నికుల క్షత్రియ బాలబాలికలకుగాను నిర్మించనున్న ప్రాథమిక పాఠశాల భవనమునకు శంఖు స్థాపనచేశారు. ఈ సందర్భములో జరిగిన బహిరంగ సభకు రుద్రరాజు భీమరాజు అధ్యక్షత వహించారు. అంతర్వేది సర్పంచ్ శ్రీ పిల్లా వెంకటరత్నం పల్లిపాలెం సర్పంచ్ కుమారుడు శ్రీ వనమాలి కృష్ణ భగవాన్ మంత్రి బృందమునకు స్వాగతమిచ్చారు. మాజీమంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు అతిథ్యమును స్వీకరించి మల్కిపురం కళాశాల కార్యదర్శి శ్రీ మం[illegible] విద్యాలయ [illegible] తీసివేసి మంత్రి బృందము రాజోలు విచ్చేశారు. (స్వ. వి.)

విశ్వదాత హరిజన సేవ: శ్రీకాకుళం సభలో వివరణ

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, మే 19 : విశ్వదాత కాశీ గాధుని నాగేశ్వరరావు పంతులుగారి జయంతి ఉత్సవం ఇక్కడ హిందీ మహావిద్యాలయంలో జరిగింది. హిందీ మహావిద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ పి. [illegible]రావు సభకు అధ్యక్షతవహించారు. [illegible], ఆంధ్రకేసరి (ప్రకాశం, దేశోద్ధారక [illegible]రావు పంతులు ఆంధ్రులలో [illegible] కలిగించారని ముఖ్యంగా [illegible] హరిజనసేవ, [illegible] ఉద్యమం, అక్షరాస్యత ఉద్యమం [illegible] నాయకత్వం వహించిన శ్రీ [illegible]గారు పేర్కొన్నారు.

[illegible] సంపాదకుడు శ్రీ జె. నుబ్బారావు [illegible]డుతూ సాంస్కృతిక సాహిత్య [illegible] రంగాలలో ప్రతి ఆంధ్రుడు [illegible] కృషి మహాయజ్ఞం చైతన్యవంతుడవుతాడని అన్నారు. ఎంతో సేవచేసిన [illegible] పాఠకులు [illegible] లోకానికి [illegible] సంతోషిస్తున్నారని, ఆయన [illegible] ప్రకటలడలేదని పేర్కొన్నారు.

పాలమూరి కూలీల పునరావాసానికి విజ్ఞప్తి

అచ్చంపేట, మే 19: మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట ప్రాంతంలో పేరుమోసిన 'పాలమూరి కూలి' అనే కట్టు బానిస విధానాన్ని వెంటనే రద్దు చేసి ఈ వ్యవసాయ కూలీలకు పునరావాసం కల్పించాలని తాలూకా కాంగ్రెసు నిర్మాణ కార్యకర్తల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించింది.

ఈ తీర్మానాన్ని శ్రీ వి. భగవంతరావు ప్రతిపాదించారు. శ్రీ వి. రామాచార్యులు ఆమోదించారు.

ప్రధాని 20 సూత్రాల ఆర్థిక ప్రణాళికా కార్యక్రమం అమలుకు నిర్విరామంగా కృషి చేయ్యాలని శ్రీ టి. లక్ష్మీకాంతరెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని శ్రీ పెద్ది సత్యనారాయణ ఆమోదించారు. సమాజశాంతికి శ్రీ బి.దామోదరరెడ్డి అధ్యక్షత వహించారు.

మత మౌఢ్యాన్ని ధిక్కరించిన వితంతువులు

పూనే, మే 19: వనాతన మూఢాచారాలను ధిక్కరించి అందుగురు వితంతువులు తమ పోషకుని కుంకుమ దిద్దుకున్నారు. దీనితో మత మవుడ్యం గోడల మధ్య నలిగిపోతున్న ఇక్కడి రాజస్థానీ గుజరాతీ స్త్రీ జనం జీవితాలలో ఒక నవశకం ప్రారంభమైంది.

ఇక్కడి రాజస్థానీ గుజరాతీ స్త్రీలు శతనాల మత సంప్రదాయాలను మూఢంగా అనుసరిస్తారు. వితంతు పునర్వివాహం అన్నది వారిలో ఇటీవల దాకా అసంభవమైన కార్యంగా పరిగణింపబడేది.

నిన్న ఇక్కడ జరిగిన మహిళా సభలో వితంతువులు జీవిత భాగస్వామిని పోగొట్టుకున్న నాటి నుంచి శూన్యంగా వున్న నొదటన తిరిగి కుంకుమ రేఖలు సంతరించుకున్నారు. ఇటీవల పునర్వివాహం చేసుకున్న మరో యువతికి సభలో సన్మానం జరిగింది.

మహారాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీమతి ప్రతిభా పాటిల్ రాజస్థానీ గుజరాతీ మహిళా దుర్గార్చన పరిషత్ యొక్క సభలను ప్రారంభించారు. సభలో ప్రసంగించిన సులువురు స్త్రీలు వరకట్నపు దురాచారం, వరదా వ్యవస్థ అంతరించాలని విజ్ఞప్తి చేశారు. కుమార్తెలను, కోడళ్ళను, వితంతువులను సరిగా చూసే దురాచారానికి కూడా స్వస్తి చెప్పాలని కోరారు.

అప్పు బకాయిలు చెల్లించే గిరిజనులకు ప్రోత్సాహం

విశాఖపట్నం, మే 19 : గిరిజనులు తాము చెల్లించవల్సిన బుణాల బకాయిలను వచ్చే నెలాఖరుకు పూర్తిగా చెల్లించేపక్షంలో బకాయిలపై అపరాధ వడ్డీని రద్దు చేయడానికి గిరిజన సహకారసంస్థ నిశ్చయించింది.

సంస్థ డైరెక్టర్ల మండలి నిన్న ఇక్కడ సమావేశమై గిరిజనులకు ఈ ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించింది. గిరిజనులు బుణాలను తిరిగి చెల్లించాల్సిన గడువు మూడు, నాలుగేళ్ళ క్రితమే పూర్తయిపోయింది. కాబట్టి సంస్థ వారి నుండి ఏడాదికి 11.75 శాతం మామూలు వడ్డీ కన్న మూడు శాతం ఎక్కువగా అపరాధ వడ్డీని వసూలు చేస్తున్నది. వారివద్ద వసూలుచేసే డబ్బుంతా వడ్డీ, అపరాధ వడ్డీ క్రిందచెల్లించేయబడుతున్నది. అందువల్ల డైరెక్టర్ల మండలి గిరిజనులపట్ల సానుభూతిని ప్రదర్శించి ఈ సౌకర్యాన్ని కలిగించింది. అలాగే గిరిజనాభివృద్ధి సంస్థ శ్రీకాకుళం. వద్దనుండి బుణంపై సబ్సిడీని పొందిన గిరిజనులకు ఈ సౌకర్యాలు వర్తింప చేయబడవు.

సంస్థ కార్యకలాపాలను విస్తరింపజేయడానికి వాటాధనాన్ని ఇరవై లక్షల రూపాయలనుండి రెండుకోట్ల రూపాయలకు పెంచడానికి డైరెక్టర్ల మండలి వెంస్థకు అధికారాన్ని ఇచ్చింది.

వాటాధనం సమిత్తం రాష్ట్రప్రభుత్వం రు. 37.48 లక్షలు, జాతీయ సహకార సంస్థల అభివృద్ధి సంస్థ రు. 30 లక్షలు ఇచ్చాయి.

దేవరకొండ సమితిలో హరిజనులకు అప్పులు

దేవరకొండ, మే 19 : నల్గొండ జిల్లా కలెక్టరు, షెడ్యూల్డ్ కులముల సహకార సంఘం చైర్మెన్ శ్రీ టి. నాగరత్నం దేవరకొండ సమితికి చెందిన 25 మంది హరిజనులకు ఎడ్లబండ్లు కొనుటకు రు. 75000 వేల రూపాయలు ఇటీవల ముంజూరు చేశారు.

ఈ స్కీమువల్ల సూరేపల్లి, అజ్మాపురము, బింబాలపల్లి, పడమట పల్లి మొదలగు 18 గ్రామాలలోని హరిజనులకు ఇండియన్ బాంకు వారిద్వారా అప్పు లభించు సౌకర్యం కలిగింది.

ఉపాధి పథకాలకు మరో రు. 8 లక్షలు కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 19: సర్వేక్షణశాఖ ఉపాధి కల్పనావకాశాలు పెంచే సందర్భములో ఇదివరకు ఉపాధి పథకాలకు కేటాయించిన 24 లక్షల 68 వేల రూ. గాక మరొక ఎనిదిన్నర లక్షల రూ. లు కేటాయించాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆదేశించారు. ఇప్పుడు ఉపాధి కల్పించిన పనివారికి ఏమెల్లకాలం పని ఉండటానికి ఆయన ఈ సూచన చేశారు.

నాల్గు రోజుల క్రితం ఉపాధి కల్పనావకాశాల గూర్చి పరిశీలించడానికి ముఖ్యమంత్రి కార్యాలయంలో జరిగిన సభకు ఆర్థిక, సర్వేక్షణ, పరిశ్రమల శాఖా మంత్రులు, అధికార అనధికార ప్రముఖులు కొలిచేశారు పాల్గొన్నారు.

ఉపాధి విస్తరణ కార్యక్రమాలకి మరో పది లక్షల రూ. లు గూడా కేటాయించాలని ముఖ్యమంత్రి అన్నారు. దానిపై బాంకుల సహాయం రాగలదన్నారు. పట్టణాభివృద్ధి సంస్థనుండి ఈ సహాయాన్ని పొందవచ్చనీ, సర్వేక్షణ శాఖ గూడా ఎంతవరకు తోడ్పడగలదో పరిశీలించాలనీ ఆయన సూచించారు.

ప్రస్తుతానికి విస్తరణ కార్యక్రమము ఇంటసరాలకే పరిమితం చేసి తర్వాత జిల్లాలకు విస్తరించి వచ్చునన్నారు. చేసిన పని చెయ్యకుండా ఉపాధి కల్పనా వ్యవస్థను సమర్థవంతంగా చేసి ఏర్పాటు అవసరమని తెలిపారు.

ప్రస్తుతమున్న కార్యదర్శిని ముందుదీర్చాలు చేసే వ్యవస్థలో తీసం చేయాలనీ, జిల్లాలో ఏమేమి జరిగినదీ పరిశ్రమల మంత్రి సమీక్ష చేయాలనీ ముఖ్యమంత్రి తెలిపారు.

పరిశ్రమలు, కార్మికుశాఖల మంత్రి సర్వ ఉపసంఘం సలహాసంస్థల కార్యక్రమాన్ని సమన్వయం చేసి కట్టుదిట్టంగా కార్యక్రమం నడిచేట్లు చూడాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

పాల ధర పెంపు : శ్రీ సత్యనారాయణ రావు విమర్శ

విజయవాడ, మే 19 : పాల వినియోగదార్ల యిబ్బందులను గమనించకుండా రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ వారు పాల ధరను విపరీతంగా పెంచటాన్ని రాష్ట్ర పాలు, పాల ఉత్పత్తుల వినియోగదార్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కొర్రపాటి సత్యనారాయణరావు నిశితంగా విమర్శించారు. విగిలిన అత్యవసర వస్తువుల ధరలు తగ్గుదల ధోరణి చూపిస్తూ ఉండగా, పాల ధర మాత్రం పెరిగి పోతూండటం గమనించ దగ్గది అని పేర్కొన్నారు.

ఆయన ఒక ప్రకటనలో పశుగణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ వెంకట రామిరెడ్డి ఇటీవల ఒక పత్రికా ప్రకటనలో పాల వినియోగదార్ల ప్రయోజనానికి సమ్మతానీయకుండా, పాల ఉత్పత్తి దార్లకు సేకరణ ధర క్రింద హెచ్చు రేట్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారనీ, కానీ ప్రజలకు ముందుగా ఏమీ తెలియజేయకుండా, పాల ధరలు పెంచారని ఆయన విమర్శించారు.

పాల ధర తక్కువ స్థాయిలో ఉంచేందుకు ఒక ప్రయివేట్ పాడి ఉత్పత్తి కేంద్రాన్ని సహకార ప్రాతిపదికపై నెలకొల్పాలని తమ సంఘంలో కొందరు సభ్యులు ఆలోచిస్తున్నారని ఆయన తెలుపుతూ, యీ సందర్భంలో వినియోగదారులను సూచనలను ఇవ్వవలసినదిగా ఆయన తమ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ పోస్టాఫీసుల్లో ఎ ప్లాయ్‌మెంట్ న్యూస్

న్యూఢిల్లీ, మే 19: ఉద్యోగావకాశాల వివరాలు తెలిపే రోజుగార్ సమాచార్ హిందీ పత్రికఎంప్లాయ్‌మెంట్ న్యూస్ ఆంగ్లపత్రికలు త్వరలో గ్రామాలలోని పోస్టాఫీసులలో లభించగలవు. ప్రస్తుతం ఈ పత్రికలను 1300 మంది ఏజంట్లు సంపిణీ చేస్తున్నారు.

ఈ పత్రికలు ఇంతకుముందు 60 వేల ప్రతులు అమ్ముడయేవి. ఇప్పుడు 1 లక్ష 50 వేల కాపీలు ఖర్చు అవుతున్నాయి.



త్రాగండి

గోల్‌కొండా 50 పైసలకు 10

ఇది మీకు హాయి నిస్తుంది ఖర్చు తక్కువ !

Local taxes extra

Pravin India Gc375/

చట్టబద్ధమైన హెచ్చరిక: సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికర

కళాభినేత్రి వాణిశ్రీ ద్విపాత్రాభినయం
కడవరకు నవ్వులమయం

యం.యస్.రెడ్డి సమర్పించు
సుందరం మూవీస్

3 వ వారం

రచన: మల్లెమాల * నిర్మాత: మోహన్‌రెడ్డి * దర్శకత్వం: కె.యస్.ఆర్.దాస్

సంపిణీదారులు: విజయాపిక్చర్స్, శ్రీనేషనల్ ఆర్టు పిక్చర్స్, జయలక్ష్మీ పిక్చర్స్, విజయ నిర్మలా పిక్చర్స్, సుధాచిత్ర

VIJAYA

పద్మశ్రీ యన్.టి.రామారావు సమర్పించు
శ్రీ భాస్కర చిత్ర వారి

70 వ రోజు

ఆరాధన

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత ఎ.పుండరీకాక్షయ్య
కథ-దర్శకత్వం బి.వి.ప్రసాద్

మాయిద్దరికీ పెళ్లయింతర్వాత ఆ ప్రమాదం నాకే జరిగి ఆయన నన్ను ఒదిలేసి మరొకర్ని పెళ్లిచేసుకుంటే నువ్వు హర్షించే వాడివా నాన్నా?